ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 02, డిసెంబర్ 2022 16 పేజీలు





# పదవులు ముఖ్యం కాదు

బీజేపీ హిందూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతుంది

దేశ సంపదని అంబానీ అదానిలకు దోచిపెడుతున్న మోడీ

మునిగిపోయే కాంగ్రెస్‌కు మేము ఎందుకు సపోర్ట్ చేయాలి

టీఆర్ఎస్‌తో పొత్తులు తాత్కాలికమే

పాలేరు నియోజకవర్గ సమావేశంలో కూనంనేని

2లో...



# పొంగులేటి @ ?

2 లో..

2022 సంవత్సరంతో పాటే టీఆర్ఎస్‌కు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడ్కోలు పలకబోతున్నట్టు తెలుస్తోంది. నూతన సంవత్సరంలో క్యాడర్‌లో నూతనుత్తేజం నింపేలా కీలక నిర్ణయాలకు సమాయమత్తవుతున్నట్టు సమాచారం. డిసెంబర్ రెండవ వారం నుండి నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలకు ఏర్పాట్లు జరుగుతుండటం రాజకీయ మార్పు సంకేతాలకు మరింత బలాన్ని చేకూర్చుతోంది. ఆత్మీయ సమావేశాల ద్వారా అనుచరులలో చర్చించి డిసెంబర్ చివరి నాటికి స్పష్టమైన ప్రకటన చేసే ఉద్దేశంలో పొంగులేటి ఉన్నట్టు తెలుస్తోంది. ముందస్తు ఎన్నికల ఊహా గానాల నేపథ్యంలో అప్రమత్తమైన పొంగులేటి తన రాజకీయ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

డిసెంబర్ 15 నుండి ఆత్మీయ సమ్మేళనాలు

నియోజకవర్గాల వారీగా అనుచరులతో సమావేశాలు

డిసెంబర్ చివరి నాటికి టీఆర్ఎస్‌కు గుడ్‌బై..?

సంక్రాంతి నాటికి జిల్లాలో మారబోతున్న సమీకరణలు



# పేటలో చివరికి కర్రలే మిగిలాయి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమనుకుంటున్న హరితహారం అశ్వారావుపేట పంచాయతీలో దాదాపు మోడువారింది. నాటిన వాటి మొహాన గుక్కెడు నీళ్లు పోసే దిక్కులేక అనేకచోట్ల ఎండి పోయాయి. చివరికి వాటికి ఆసరాగా అమర్చిన వెదురు కర్రలే మిగిలి, మొక్కల ఆనవాళ్ళయినా కనిపించడంలేదు. రూ.లక్షలు పోసి కొనుగోలు చేసిన వాటికి నిర్వాకం చేయలేనప్పుడు, ఈ హంగులెందుకు ? దుబారా తో ప్రజల సొమ్ముని మట్టిపాలు చేయడమెందుకనే పెదవి విరుపులు సహజంగా సమాజంనుంచి వ్యక్తమవుతాయి.

నీళ్ళు లేక మోడు వారిన హరితహారం

మొక్కల కొనుగోళ్లపై ఆరోపణలు

పేరాయగూడెంలో బహుళ అంతస్థుల భవనాలు

పంచాయతీల్లో పెరుగుతున్న అలసత్వం

2 లో..




# శ్రీరాగా... ప్లే గ్రౌండ్ ఎక్కడ.?

ఎలాంటి విచారణ లేకుండానే అనుమతులు ఇచ్చేశారా.?

నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాల నిర్వహణ

పాఠశాలకు, హాస్టల్‌కు అనుమతులు ఎవరిచ్చారు..

పర్మీషన్ ఇచ్చినా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తున్నారా.?

ఇరుకు గదుల్లోనే తరగతులు

విచారణ చేస్తామని చెప్పిన డీఈవో

7లో...

2వ పేజీలో...

# తస్మాత్ జాగ్రత్త



చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అంతా అలజడి నెలకొంది. ఇటీవల జరిగిన వరుస హత్యాఘటనలు మరువకముందే వచ్చిపడిన వార్షికోత్సవాలతో ఏజెన్సీ ప్రాంత ప్రజల్లో గుబులు పట్టుకుంది. ఎప్పుడు ఎటు నుండి ఏ ప్రమాదం వచ్చి పడుతుందో అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతుంది. పోలీసులు భద్రత బలగాలు నిత్యం నిఘా నీడలో మన్యం ప్రాంతాన్ని కట్టుదిట్టమైన భద్రత నడుమ పహారా కాస్తున్నా.. ఇటీవల చోటుచేసుకున్న వరుస సంఘటనలు పోలీసులకు మింగుడి పడని విషయంగా మారింది. ఈ వరుస సంఘటనల నుండి తేరుకునేలోపే పిఎల్‌జీఏ వార్షికోత్సవాలు మొదలవుతుండడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి ఆదిశగా అడుగులు వేస్తున్నారు.

-అంతా అప్రమత్తం ..

-నేటి నుండి పిఎల్‌జీఏ వారోత్సవాలు

-వార్షికోత్సవాల విజయవంతమే మావోల ఎజెండా...

-నిఘా కట్టుదిట్టం చేసిన పోలీసులు

-టార్గెట్ నేతలు జరభద్రం

-సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని హెచ్చరికలు

# పొంగులేటి..

**(మొదటి పేజీ తరువాయి..)**

2023 ఆరంభం నుండే జిల్లాలో ఎన్నికల వాతావరణం కనిపించబోతోంది. తమ రాజకీయ భవిష్యత్‌పై జిల్లాలో ఇద్దరు కీలక నేతలు స్పష్టమైన ప్రకటనకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో జిల్లా రాజకీయాలు వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కారు దిగడం మాత్రం దాదాపుగా ఖరారైనట్టు చెప్పవచ్చు. గత ఐదేళ్ళుగా పార్టీలో ఎటువంటి పదవులకు నోచుకోని ఆయన ఇబ్బందికర పరిస్థితుల్లోనే టీఆర్ఎస్‌లో కొనసాగుతూ వస్తున్నారు. పార్టీ మారాలని అనుచరుల నుండి తీవ్ర వత్తిడులు వస్తున్నప్పటికీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఇన్నాళ్ళూ కష్టంగానైనా కారులోనే ప్రయాణిస్తున్నట్టు సమాచారం. అయితే గతంలో ఇచ్చిన హామీని అధిష్టానం నిలబెట్టుకోపోగా కేటీఆర్ దా ్వరా కూడా న్యాయం జరిగే అవకాశం లేదని పొంగులేటి స్పష్టమైన అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇక సాగదీతకు అవకాశం లేకుండా తన రాజకీయ భవితవ్యంపై అనుచరులతో శ్రీనివాసరెడ్డి వరుస సమావేశాలకు సన్నద్ధం అవుతున్నట్టు సమాచారం. డిసెంబర్ రెండవ వారం నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అనుచరులతో ఆత్మీయ సమ్మేళనాలకు పొంగులేటి వర్గం నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత మధిరలో ఆరంభం కానున్న ఈ ఆత్మీయ సమ్మేళనం డిసెంబర్ చివరి నాటికి అన్ని నియోజకవర్గాల్లో పూర్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నట్టు తెలుస్తోంది.

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు సంకేతాలు వెలువడుతున్న క్రమంలో మొత్తంగా ఈ నెలఖారు నాటికి తన రాజకీయ భవితవ్యంపై పొంగులేటి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఎన్నికల సమయం దగ్గర పడుతుండటం, సిట్టింగ్‌లకే సీట్లు అంటూ సీఎం కేసీఆర్ ప్రకటించడం వెరసి తనను నమ్ముకున్న నేతలకు న్యాయం జరగాలంటే పొంగులేటి టీఆర్ఎస్ వీడడం అనివార్యంగా మారింది. అయితే పార్టీ మారవలసి వస్తే మొదటి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ కనిపించినప్పటికీ ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డితో ఉన్న సంబంధాలు, నానాటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుండటం వెరసి ఆయన బిజేపీని ఎంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరో వైపు బీజేపీ అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు కూడా ఉండటంతో పొంగులేటి కమలం బాటన నడవడం ుదాదాపుగా ఖారారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్ చివరి నాటికీ పొంగులేటి టీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేసి 2023 సంక్రాంతి నాటికి బీజేపీలో చేరే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# తస్మాత్ జాగ్రత్త ..

**(మొదటి పేజీ తరువాయి..)**

నేటి నుండి వారం రోజుల పాటు జరగనున్న మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) 22వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని గడిచిన వారం రోజులుగా మావోయిస్టులు విస్తృత ప్రచారం చేపట్టారు. వారోత్సవాల విజయవంతానికి కేంద్ర, రాష్ట్ర జిల్లా, డివిజన్ కమిటీల ఆద్వర్యంలో పత్రికలకు లేఖలు విడుదల చేసి వాడవాడలా ఘనంగా జరుపుకోవలని పిలుపునిచ్చారు. గడిచిన ఏడాది కాలంలో పార్టీ అనుసరించిన విధానాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమాన్ని అణిచివేతకు తీసుకున్న చర్యలపై కేంద్ర కమిటీ సభ్యులు అభయ్ పత్రికల ద్వారా ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కాగా గడిచిన కొంత కాలంగా స్థబ్దతగా ఉన్న మావోయిస్టులు తెలంగాణ ప్రాంతంలో కాస్తా దూకుడు పెంచారు. ఈ ప్రాంతంలో తిరిగి తమ పూర్వవైభవాన్ని చాటేందుకు పావులు కదుపుతున్నారు. అందులో బాగంగా మావోయిస్టు అచితూచీ అడుగులు వేస్తున్నారు. అందుకు ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ పరిధిలో జరిగిన వరుస ఘటనలే నిదర్శనం...

మన్యం ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నిఘా కట్టుదిట్టం చేసి ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా పోలీసులు చర్యలు చేపట్టిన్నప్పటికి వరుస హత్యలు చోటుచేసుకోవడం ఒక్కసారి నిఘా వ్యవస్థ నిర్వీరపోయింది అంటే మావోయిస్టుల అడుగులు (చర్యలు) అంతు చిక్కని విషయంగా మారింది. దీంతో తస్మత్ జాత్ర అన్న సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి.

**-అడుగడుగునా అంతా నిఘా**

పీఎల్‌జీఏ వార్షికోత్సవాల నేపథ్యంలో పోలీసులు నిఘాను కట్టుదిట్టం చేశారు. గడిచిన వారం రోజులుగా కూంబింగ్ మరింత విస్తృతం చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్‌తో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ప్రధాన రహదారిపై నిరంతరం పోలీసులు తనిఖీలు చేపడుతూ గస్తీ ముమ్మరం చేశారు. మరో వైపు మావోయిస్టులే లక్ష్యంగా సిఆర్‌పీఎఫ్ గ్రేహౌండ్స్ బలగాల అడవిబాట పట్టినట్లు తెలుస్తోంది. అటవీ ప్రాంతాల నుండి మైదాన ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారిపై ఓ కన్ను వేస్తున్నారు. ప్రధాన కూడళ్ళలో తనిఖీలు చేస్తూ అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

**-వారోత్సవాల విజయవంతమే ఎజెండా ..**

వారం రోజుల పాటు దండకారణ్యంలో జరగనున్న వార్షికోత్సవాలను విజయవంతం చేయడమే ఎజెండాగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆదివాసీ గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించి వారోత్సవాల్లో పాల్గొనాలని విస్తృత ప్రచారం నిర్వహించినట్లు తెలిసింది. దండకార్యంలో పెద్దఎత్తున సభలు సమావేశాలు నిర్వహించి మావోయిస్ట పార్టీ ఆవిష్కత ఉద్యమ ప్రస్థానం పిఎల్‌జీఏ ఆవిష్కరణ తీసుకున్న చర్యలు భవిష్యత్తులో పార్టీ అనుసరించే విదానాలు పార్టీపై ప్రభుత్వాలు సాగిస్తు్న అణిచివేత అంశాలపై సభల ద్వారా ప్రజలకు లోతైన అవగాహన కల్పించనున్నారని వినికిడి. ఈ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చతో పాటు పార్టీ ద్రోహం చేసే వారిపై తీసుకోవాల్సిన చర్యలపై కూడా గట్టిగా చర్చిస్తారనే ప్రచారం ఉంది. పార్టీలోకి నూతన రిక్రూట్‌మెంట్ తదితర అంశాలపై లోతైన చర్చ జరగనుందని తెలిసింది.

**-టార్గెట్ నేతలు జరభద్రం**

వారోత్సవాల సందర్భంగా మావోయిస్టులు ఎటువంటి అలజడులకు పాల్పడతారో అన్న ఆందోళన నేపథ్యంలో నిఘాను కట్టుదిట్టం చేసిన పోలీసులు మావోల హిట్‌లీస్టులో ఉన్నవారిని సైతం అప్రమత్తం చేశారు. అధికార పార్టీ నేతలు ఒకరిద్దరు ఇసుక కాంట్రాక్టర్‌ను వ్యాపారులను హెచ్చరించినట్లు సమాచారం. వారోత్సవాలు జరిగే వారం రోజుల పాటు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాల్సిందిగా సూచించారు. పోలీసుల కల్లుగప్పి ఇక్కడే ఉండే వారిపై ఓ కన్ను వేసి ఉంచారు. అటువంటి వారికి ఘాటైన హెచ్చరికలు ఇచ్చినట్లు తెలిసింది. మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీచేశారు. సాయంత్రం ఆరు గంటల తరువాత చర్ల, వెంకటాపురం ,వాజేడు మండలాలకు ఆర్‌టీసీ సర్వీసులను నిలిపివేయాల్సిందిగా పోలీసుల నుండి సూచనలు రావడంతో వారం రోజుల పాటు ఆయా ప్రాంతాలకు రాత్రి సర్వీసులు నిలిపివేశారు. ఆర్టీసీ అదికారులు, అటు మావోయిస్టుల వారోత్సవాలు విజయవంతానికి పూనుకోగా అటు పోలీసులు ఏ ప్రమాదం పొంచి ఉందో అన్న అన్నమానంతో ఆంక్షలు విధిస్తున్నారు. కట్టడి కోసం ఒకరు ఉద్యమ వ్యాప్తి కోసం ఇంకొకరు ఇలా ఇరువురు మధ్య సాగుతున్న పోరులో బలి పశువులు ఎవరో .. అన్న సందేహం ఈ ప్రాంత వాసుల్లో ఆందోళన కలిగించే అంశం.

# పేటలో చివరికి కర్రలే మిగిలాయి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం బలవంతంగా ప్రతీ ఏటా పంచాయతీలతో..,వర్షాకాలమప్పుడు హరితహారమంటూ అట్టహాసంగా పనులు మొదలెట్టించడం, ఇంకేముంది ఇంతకన్నా మించిన పధకాలే లేవన్నరీతిలో ఆరా ్భటాలు, సమస్త పాలనాంగాల సామూహిక ఉపన్యాసాలు, ర్యాలీలు, ఇలా హడావిడి ఓ ప్రహసనమైంది. వర్షాలు పడుతున్నంత సేపూ ఈ కార్యక్రమంలో నాటిన మొక్కలు పాపం ఛస్తూ బతుకుతూ ఉంటాయి. నవంబర్ మాసం నుంచీ వాటి పాట్లు పగవాడికి కూడా ఉండకూడదు. కాసిని నీళ్ళు పోసే పరిస్థితే లేదు. మరి ఛావక బతుకుతాయా ? ఏవో కొన్ని మాత్రం వాటి ఆయుష్షు గట్టి వల్ల నిలబడుతున్నాయి తప్ప, పంచాయతీ ఘనత కాదు. స్వఛ్ఛభాతర్ లో ట్రాక్టర్లు, వాటర ట్యాంకులు, మందీ మార్బలం అంతా సమకూరినా, ఇంకా ఏవేవో కారణాలతో ఈ మంచినీళ్ల ట్యాంకులు నిర్వీర్యంగా పడి ఉంటున్నాయి. దీంతో పాతిన మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. మరి ఇంత ఖర్చుపెట్టి ఉపయోగమేమంటే..,ఏమీ ఉండదు. రాజుల సొమ్ము రాళ్లపాలైనా ఫర్వాలేదు..,ఇది ప్రజాస్వామ్యం, ప్రజల కష్టార్జితపు ధనం. పాలకుల అలసత్వానికీ, స్వార్ధానికీ ఇలా వృధా ఐపోతే పంచాయతీల పాలకమండళ్ళు సమాధానం చెప్పకుండా తప్పుకుంటామంటే..,కుదరనే కుదరదు.

పేట పంచాయతీలో కమీషన్ల దందా నిజమేనా ?

ఓపక్కన , నాటిన మొక్కలన్నీ నిలువునా ఎండి., హరితహారం లక్ష్యాలు మాడుతుంటే, మరోవైపు ఈ మొక్కల కొనుగోళ్ల లో కమీషన్ల దాందా సాగుతున్నదనే ఆరోపణలు, ఎవరో కాదు పాలకమండల్లోని కొందరినుంచే వినిపిస్తున్నాయి. 100కి పైగా బొటానికల్ ఫ్యామిలీల మొక్కలను హరితహారం కార్యక్రమంలో నాటేందుకు కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలోనే పైకి కనపడకుండా చిల్లర నొక్కేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఈఒక్క పంచాయతీలోనే గడచిన హరితహారాల్లో 10వేలకు పైగా మొక్కల కొనుగోళ్ళు జరిగాయి. అనేక నర్సరీల యజమానులతో కుమ్మక్కయి వ్యవహారాలు చక్కబెడుతున్నట్లు తెలుస్తున్నది. దీంట్లో ప్రజలచేత ఎన్నుకోబడ్డ పాలకమండలికి ఏవిధమైన జోక్యం లేకపోవడంతో..,నియంత్రణకు ఆస్కారం లేకుండా పోతున్నదనే విమర్శలున్నాయి. కేవలం ఆఫీసర్లే లబ్ధిపొందుతున్నారనే ఆక్రోశం నెలకొని ఉన్నది. ట్రీగార్డుల కొనుగోళ్ళపైన కూడా వారు గుర్రుగా ఉన్నారు. మల్టీకలర్స్ ట్రీగార్డుల ఖరీదు ఎక్కువకాగా, ఏకరంగు వాటికి కూడా ఆ ధరలనే డ్రా చేస్తున్నారని, గ్రీన్ మ్యాట్ ని అశ్వారావుపేట పట్టణంలోని ఓ హార్డవేర్ దుకాణంతో టైఅప్ అయి చప్పుడు కాకుండా తంతు కానిచేస్తున్నారని, ఇలానే బ్లీచింగ్, తదితర పారిశుధ్య సంబంధిత మెటీరియల్స్ పర్‌చేజింగ్సలోనూ, విద్యుత్‌బల్బుల్లోనూ అమ్యామ్యాలు సాధారణమయ్యాయని, ప్రత్యేకించి కరోనా కష్టకాలంలో అక్కౌంట్లు అడిగే పరిస్థితిలేని సమయంలో అడ్డూఅదుపూ లేకుండా సాగిందని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా పేరాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోకూడా నాటిన మొక్కలు నిలువునా ఎండిపోయాయి. ఎక్కడో ఎందుకు, ఎంఎల్ఏ కార్యాలయం ప్రహరీగోడచుట్టూ వేసిన వాటికే దిక్కులేదు. ఇక పారిశుధ్యం సంగతి సరేసరి. ఈ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడపబడుతున్న ఓ ప్రభుత్వ హాస్టల్ నుంచి వెలువడే మురుగునీటి వల్ల పంచాయతీ ప్రతిష్ఠే మసకబారుతున్నది. "జిప్లస్‌ఫైవ్" బహుళ అంతస్థుల భవన నిర్మాణం ఎలా జరిగిందో అంతా మాయ. నిజానికి ఈ పంచాయతీ పరిధిలోని పరిమితి కేవలం నేలమీదనుంచి 10 మీటర్ల ఎత్తుమాత్రమే ఉండాలి. ఈ విషయాలపైన కూడా ప్రభాతవార్త లోతైన విశ్లేషణలను అందించడం జరుగుతుంది.

అక్రమాలు అవాస్తవం : పేట ఈఓ హరికృష్ణ

దీనిపై అశ్వారావుపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ మాట్లాడుతూ..,కమీషన్లు దండుకుంటున్నామనే ఆరోపణ అవాస్తవమని కొట్టిపారేశారు. గడచిన 8మాసాలుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంటు నిలిచిపోయిందని, రూ.5.50లక్షల విద్యుత్‌బిల్లు చెల్లిస్తూ, మరో రూ.5.30 లక్షల వేతనాలు ఇతరత్రా ఖర్చులను భరిస్తూ పంచాయతీని కనాకష్టంగా ముందుకు తోస్తున్నామన్నారు. వాహనాల నిర్వహణకే నెలకు రూ.70వేలు పోతున్నదని, సాధారణ పన్నుల వసూళ్ళే ప్రస్తుతానికి దిక్కన్నారు. గ్రాంటు ఆగిపోవడం మూలంగా నెలకు గరిష్ఠంగా రూ.20లక్షలు స్తంభిస్తాయన్నారు. ప్రస్తుతం ఓ రూ.12లక్షల గ్రాంటు (స్టేట్‌పోర్షన్) వచ్చిందని, తత్తిమా మోక్షం ఎప్పుడో తెలియదన్నారు. మొక్కలను నీళ్ళు పోయకపోవడానికి ఆర్థిక సమస్యలే కారణమని, పోయిన ఏడాదికొన్న గ్రీన్‌మ్యాట్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని, అందువల్ల నాసిరకమని అనడంలో అర్థం లేదన్నారు. స్థానికంగా ఐరన్, లేదా ఇతరత్రా దుకాణాల్లో ఖాతాలున్నమాట నిజమేనని, మరి పేమెంట్లు ఎన్నిరోజులకయినా సరే వాళ్ళు ఓపిగ్గా ఆగుతున్నందుకు, ఆషాపులే ప్రస్తుతానికి దిక్కని చెప్పుకొస్తూ. తన పాలనలో పంచాయతీ వ్యవహారాలన్నీ తెరిచినపుస్తకమేనన్నారు.

# పదవులు ముఖ్యం కాదు

**ఖమ్మం రూరల్, ప్రభాత వార్త**

సీపీఐ పార్టీ ప్రజాసమస్యల మీద నిరంతరం కృషి చేస్తుందని జనం కోసం పుట్టిన పార్టీలకు పదవులు అవసరం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డులోని రాంలీలా ఫంక్షన్ హాల్‌లో గురువారం పుచ్చకాయల కమలాకర్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిచడం జరిగింది. మొదటిగా అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ న్యాయవాది మేకల భాస్కర్‌కు సభ రెండు నిముషాలు సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భంచి 98 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉందన్నారు. బీజేపీ దేశంలో రాష్ట్రంలో హిందూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతుం దన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీలకు మోడీ దోచిపెడుతున్నారని ఆరోపించారు. అందకే మేము బీజేపీకి వ్యతిరేకం అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించటమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన బీజేపీ ఈడీఐటీ సంస్థలను బీజేపీ అనుబం ధ సంస్థలగా మార్చుతుందన్నారు. బీజేపీ కూడా తోక పార్టీ ఈగపార్టీ అన్న సంగతి గుర్తెరిగితే మంచిదన్నారు. తమకు మద్దతు ఇస్తే ఒకమాట మద్దతు ఇవ్వకపోతే మరొక మాట మాట్లాడే బూర్జీవ పార్టీ నేతలకు కక్ష్యయే అని ఆయన అన్నారు.రాష్ట్రంలో మునిగిపోయే కాంగ్రెస్‌కు ఎందుకు సపోటు చేయాలన్నారు. రాజకీయ పొత్తులు తాత్కాలికమేనని ప్రజా సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా పోరాడతా మన్నారు. పాలేరు నియోజకవర్గంలో సీపీఐ బలమైన శక్తిగా ఉందని ఎన్నికల్లో ఎర్రజండాలే గెలుపొందాలని తెలిపారు.

**మాట తప్పిన ఉపేందర్ రెడ్డి**

సీఐ వైఖరి సీపీఐ ఆందోళన నేపథ్యంలో స్పష్టమైన హామీ ఇచ్చిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట తప్పారని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయారని సాంబశివరావు తెలిపారు. తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కమ్యూనిస్టు పార్టీని తక్కించాలని చూసే శక్తులు వ్యక్తులు బ్రమను వీడాలన్నారు. రూరల్ మండలంలో కమ్యూనిస్టు పార్టీని ఏమీ చేయలేరని ఇది దశాబ్దాల చరిత్ర నిరూపించిందన్నారు. అనంతరం 25మందితో పాలేరు నియోజకవర్గ ఎన్నికల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ మహ్మద్ మోలానా సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హజ్మీరా రామ్మూర్తినాయక్, జిల్లా సమితి సభ్యులు పున్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, ఎడ్లపల్లి శంకరయ్య, కనకబండి సీతయ్య, పోరుగంటి శేషగిరి సీపీఐ సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యం, మహిళా సమఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి రమాదేవి, వెంపటి వెంకట సురేందర్ పాల్గొన్నారు.

# పూసపల్లి అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పి

<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>

ఇల్లెందుమండలం పూసపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో చిరుతపులి సంచరించిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. ఆ ప్రాంతంలో రెండు రోజుల క్రితం పొలం వద్ద కాపలా ఉన్నటువంటి కుక్కను చిరుతపులి చంపినట్లు, చిరుత కాలి ముద్రలు ఆ ప్రాంతంలో ఉండటాన్ని గుర్తించారు. దీనితో పోలీసులు కూడా అప్రమత్తమై ప్రజలు భయపడకుండా ఉండేందుకు భరోసాను ఇచ్చారు. ఇల్లెందు డీఎస్పి రమణమూర్తి, ఇన్స్పెక్టర్ బానోత్ రాజు, అటవీశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి గురువారం పూసపల్లి అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు ఆనవాళ్లు ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



అడవిలోకి ఒంటరిగా ఎవ్వరూ వెళ్ల వద్దని, పొలాల వద్దకు వెళ్లే వారు ఒకరికి ఒకరిని తోడుగా తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఏమైనా శబ్దాలు వినపడితే వెంటనే పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇదిలా ఉండగా సమీపంలో ఉన్న తిలక్‌నగర్ పంచాయతీ పాలకవర్గం అప్రమత్తమైంది. ఈ ప్రాంతంలో చిరుతపుల్లి సంచరిస్తుంది జాగ్రత్త



అంటూ హెచ్చరికతో బ్యానర్‌ను కట్టారు. ఈ రహదారిలో రాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. పూసపల్లి అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో తిలక్‌నగర్ పంచాయతీ పాలకవర్గం అప్రమత్తమైంది. అటవీశాఖ అధికారులు పూర్తి దృష్టి సారించి ఆ ప్రాంత ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

## ఉత్తమ ల్యాబ్ టెక్నిషన్‌గా సుధాకర్



<u>*ఖమ్మం వైద్యవిభాగం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*</u>

జిల్లా ప్రధాన ఆసుపత్రి ఎఆర్‌టి ల్యాబ్‌లో టెక్నిషన్‌గా పనిచేస్తున్న అలుగు సుధాకర్‌కు ఉత్తమ ల్యాబ్ టెక్నిషన్ అవార్డును ప్రభుత్వం ప్రదానంచేసింది. గురువారం హైదరాబాద్‌లో ఎయిడ్స్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌కు ఎపిడి అన్న ప్రసన్న ఈ అవార్డును అందచేశారు. సుధాకర్‌ను ఆసుప్రతి సూపరిండెంటెంట్ డాక్టర్ వెంకటేశ్వం రావు, డాక్టర్ సురేందర్, డాక్టర్ మోహన్‌రావు, డాక్టర్ లక్ష్మణరావు, నరసింహారావు తదితరులు అభినందించారు.

## కామేపల్లి తహశీల్దార్ కృష్ణ పై సస్పెన్షన్ వేటు

<u>*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*</u>



కామేపల్లి మండల తహశీల్దార్ జి.కృష్ణ పై జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారు సస్పెన్షన్ వేటు వేశారు. జాస్తిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు దమ్మాలపాటి శేషమ్మ భూమి తదితర విషయాలపై ఫిర్యాదులు చేయడంతో విచారణ నిర్వహించారు. ఈ నేపథ్యంలో తహశిల్దార్ కృష్ణను సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో కారేపల్లిలో పనిచేస్తున్న తహశీల్దార్ టి.రవికుమార్‌ను నియమించారు.

## ఎయిడ్స్ అంతం అందరి పంతం కావాలి



<u>*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*</u>

మహమ్మారి ఎయిడ్స్ అంతం అందరి పంతం కావాలని డాక్టర్ వి.స్రవంతి, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్ కోరారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కామేపల్లిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని కోరారు. ఎయిడ్స్ నియంత్రణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, ఏఎన్ఎంలు ఉష, రేణుక రాణి, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, నేత్ర వైద్య సహాయకులు మహేంద్రకుమార్, ఎయిడ్స్ ప్రచార కర్త ఆదెర్ల శంకర్, 108 ఇఎంటి కొండా ప్రసాద్, పైలెట్ రాయల రామారావు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు



<u>*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ బాలుడు గంపల అనురుద్దీన్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గంపల అచ్చిబాబు, సౌజన్య దంపతుల కుమారుడు అనురుద్దీన్ పుట్టినరోజు వేడుకలను పిల్లలు, తల్లులు, గర్భిణీలు, గ్రామస్తుల సమక్షంలో సాంప్రదాయబద్దంగా పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఐసీడీపీఎస్ సీడీపీవో ఎన్.దయామణి, సూపర్‌వైజర్ వి.లలితమ్మల సారధ్యంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిలుముల వీరమ్మ, మంచాల వందన, యల్లబత్తిని కళ్యాణి, మల్లారపు రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

<u>*పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*</u>

పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సడన్ ఎంట్రీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు ఎలాంటి వైద్య సేవలందుతున్నాయి, వైద్య సిబ్బంది ఎలా పనిచేస్తున్నారు. ఆస్పత్రిలో రోగులకు ఇచ్చే మందులు, చేసే పరీక్షలపై పూర్తి విషయాలు తెలుసుకునేందుకు స్వయంగా జిల్లా అధికారే ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. పలు వార్డులను రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం రోజు వారి ఓపీ విభాగంలో పనితీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు ఎక్కువగా పేదలు వస్తుంటారని, వారికి నమ్మకమైన వైద్య సేవలను అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచాలని ఆదేశించారు.

## ఎయిడ్స్ రహిత సమాజం దిశగా అడుగులు వేయాలి

<u>*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*</u>

యువత ఎయిడ్‌స పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎయిడ్స్ రహిత సమాజం దిశగా అడుగులు వేయాలని జడ్జి భానుమతి అన్నారు. గురువారం లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏ పవర్ హౌస్ బస్తీలో ఉన్న కళాశాల బాలికల వసతి గృహం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షణాలతో ఉన్నతంగా రాణించాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శిరీష, ఎండు రాజమల్లు, సాధిక్‌పాషా, వార్డెన్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

<u>*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి సాయిబాబా మందిరంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో ఆర్ఎంపీ నర్సింహారావు, ధర్మపత్ని నాగమణి అయ్యప్పస్వామి పూజ, పడిపూజను గురువారం నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తాళ్ళూరి జనార్దన్, ఆరుద్ర బ్రహ్మం, మురళి, బందర్, మహిందర్, రమేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు యువకుల మృతి



<u>*పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త*</u>

మండల పరిధిలోని జరిగిన వేర్వేరు సంఘటనల్లో ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతిచెందినట్లు తెలిసింది. వియం. బంజర్ పోలీస్‌లు తెలిపిన కథనం ప్రకారం.. మండల పరిధిలోని టేకులపల్లి గ్రామం వద్ద యాక్టివా స్కూట్ నడుపుతున్న అభిషేక్ (20) గురువారం ఉదయం ప్రమాదవశాత్తు క్రింద పడి మృతిచెందాడు. అదే విధంగా మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామశివారులో ప్రమాదవశాత్తు వాగులో పడి గండ్రాతి సాయిరెడ్డి (20) అనే మరో యువకుడు మృతిచెందినట్లు పోలీస్‌లు తెలిపారు. వియం. బంజర్ ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో పెనుబల్లి సొసైటీ సీఈఓ మృతి

<u>*పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త*</u>



పెనుబల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈఓగా పనిచేస్తున్న పెరుమాళ్ళ శామ్యూల్ (53) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, డిసిసిబి మాజీ చైర్మన్, పెనుబల్లి సొసైటీ అధ్యక్షులు మువ్వా విజయబాబు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమరాజు సీతారామారావు, డాక్టర్ మట్టా దయానంద్, ఆచంటి శ్రీనులతో పాటు పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, రాజకీయ నాయకులు శామ్యూల్ పార్ధీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గోతిలో పడి ఆవు మృతి



<u>*ములకలపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :*</u>

మంచినీటి పైపులైను కోసం గొయ్యి తవ్వి వదిలేయడంతో ఆ గోతిలో సూడి ఆవు పడి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని జగన్నాథపురంలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధిత రైతు మిడియం వీరభద్రం తెలిపిన వివరాల ప్రకారం...గత మూడు రోజుల క్రితం గ్రామంలో మంచినీటి పైపులైను కోసం సిబ్బంది గొయ్యి తవ్వి అలాగే వదిలేయడంతో ఆ గోతిలో మూడేళ్ల పాప పడింది. అది గమనించిన స్థానికులు ఆ పాపను బయటకు తీసి కాపాడారు. అయితే తాజాగా గురువారం మిడియం వీరభద్రంకు చెందిన సూడి ఆవు అందులో ప్రమాదవశాత్తు పడి మృతిచెందింది. ఇదిలా ఉండగా మంచినీటి పైపులైను కోసం తీసిన గొయ్యిని 20 రోజుల క్రితమే సంబంధిత అధికారులు తీయించి అలాగే వదిలేయడంతోనే తన ఆవు మృతిచెందిందని బాధిత రైతు లబోదిబోమంటున్నాడు. దీనికి పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే కారణమని వాపోతున్నాడు. తనకు ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

<u>*మణుగూరు క్రైమ్, డిసెంబర్ 01 ప్రభాతవార్త:*</u>

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అనంతారం ఇసుక ర్యాంపుకు వచ్చిన లారీ డ్రైవర్ అరటి రాజు యాదవ్ (44) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్, నందిగామ కొత్తూరు మండలానికి చెందిన అరటి రాజు తన సొంత లారీని నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యం మణుగూరు ఇసుక లోడ్ కోసం వచ్చిన రాజు రాత్రి అదే లారీలో నిద్రిస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తోటి డ్రైవర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ.ముత్యం రమేష్ తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.




## రైతులందరూ కెవైసీ నమోదు చేసుకోవాలి

చర్ల ప్రభాతవార్త:



పీఎం కిసాన్ పథకంలో లబ్ధిపొందుతున్న రైతులు ఈ కెవైసీ ఇంకా చేయించుకొని వారు ఉంటే చేయించుకోవాలని, మండలం నందు 921 మంది రైతులు ఉన్నారని వీళ్ళు అందరూ ఈ వారంలోపు మీ సమీప మీసేవ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్ నందు ఈ కేవైసీ చేయించుకోవాలని, లేనిచో పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందలేరని సుధాకర్ భద్రాచలం ఏడీఏ, చర్ల వ్యవసాయ అధికారి శివప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు తెలియజేశారు. ఈ కేవైసీ నమోదు ప్రక్రియలో భాగంగా గురువారం ఆర్.కొత్తగూడెం, కొత్తపల్లి, లింగపురం గ్రామాలలో సీఎస్‌సీ వారి చేత ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

## ప్రతి ప్రైవేటు ఎలక్ట్రీషియన్ లేబర్‌కార్డ్ కలిగి ఉండాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఫెడరేషన్ సమావేశం ములకపాడు గ్రామంలోని గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు బిలపాటి రాజు మాట్లాడుతూ .. ప్రతి ఒక్క ఎలక్ట్రీషియన్ సభ్యులు లేబర్‌కార్డు కలిగి ఉండాలని, అందరూ ఐక్యమత్యంతో ఉండి యూనియన్ నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని అన్నారు. మండల అధ్యక్షులు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. ప్రతి సభ్యులు సభ్యత్వం చెల్లించాలని యూనియన్‌కి సంబంధించిన పెండింగ్ డెవెలప్‌మెంట్ చేసుకోవాలని, యూనియన్‌లో ఎవరికైనా కష్టం వస్తే ఆ ఫండ్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విధినిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించాలని ఎలక్ట్రీషియన్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌లు ముక్కెర రాంబాబు, రామవరపు ప్రసాదరావు, నరేందర్, ప్రభాకర్, అబ్బులు, పృద్వీ, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమాలతో మరింత ఆహ్లాదవాతావరణం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి సెయింట్‌ఫాల్స్ స్కూల్ అధినేత అబ్రహం, జాబిల్లి హస్పిటల్ డా.భరత్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో నిరంతరం మొక్కలు నాటుతూ భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రిగా తీర్చిదిద్దారని, ఈ సంవత్సరం కొత్తగా కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే కాక, మిద్దెతోటల పెంపకంపై అవగాహన కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్న గ్రీన్‌భద్రాద్రి వారి కార్యక్రమాలు అబినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ నాగభూషణం, సభ్యులు జీ.బి.రావు, గాదె మాధవరెడ్డి, బెల్లంకొండ రాంబాబు, పరిమి సోమశేఖర్, తిలక్, రాము, గంగాభారతి, సీతామహాలక్ష్మి, గోపి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా అవగాహన ర్యాలీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1అండ్2 ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులు ఎయిడ్స్‌పైన అవగాహన ర్యాలీని నిర్వహించి, అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.వీరన్న, ఎస్.శ్యామ్‌ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ వి.కామేశ్వరరావు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

**-గురుకుల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ట్రైబల్ గురుకుల డిగ్రీ బాలుర కళాశాల భద్రాచలం ఎన్‌ఎస్‌ఎస్ టీం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డే ర్యాలీని నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహనను కల్పిస్తూ ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలుటకు నివారణ మార్గాలను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీ.స్వప్నకుమారి, వీ.పీ.మినిషా, ఎన్‌ఎస్‌ఎస్ పీవో బి.సుజాత, ఎం.బాలాజీ, పీ.రమాదేవీ, వి.జగపతిబాబు, ఎస్.అరవింద్, ఎస్.స్వప్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గొత్తికోయల గ్రామ బహిష్కరణను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి టీఏజీఎస్ వినతిపత్రం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడం కోసం రూపొందించిన భారత రాజ్యాంగంలోని చట్టాలను ఉపయోగించి ఆదివాసీలను అనగదొక్కాలని చూస్తున్నారని దానిలో భాగంగానే గొత్తి కోయలను గ్రామ బహిష్కరణ చేశారని గ్రామ బహిష్కరణ రద్దుచేసి ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఏజీఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ కేంద్రం నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. చంద్రుగొండ మండలం బెండుపాడు గ్రామపంచాయతీ ఎర్రబోడు గ్రామంలోని ఆదివాసీలను గ్రామ బహిష్కరణ చేస్తున్నట్లు తీర్మానం చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య దేశంలో దేశ పౌరులు ఎక్కడైనా జీవించగలిగి ఉండే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈ తీర్మానం చేసిన అధికారులపైన, ప్రజాప్రతినిధులుపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చేసిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఆదివాసీలను, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సున్నం గంగ, టౌన్ కమిటీ సభ్యులు కుంజ శ్రీను, కొర్స రవి, నాగేశ్వరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిమందిరంలో అన్నదానానికి రూ.62వేలు విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీసాయి నాధుని మందిరంలో గురువారంఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపి, నూతన వస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు అలంకరించారు. శ్రీసాయిమందిరంలో గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి బొల్లా సత్యనారాయణ, పద్మ దంపతులు రూ.32వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించి రశీదును అందజేశారు. అదేవిదంగా సోము గౌతమ్‌రెడ్డి, ప్రశాంతి దంపతులు రూ.10వేలు, శ్రీరామ వెంకటేశ్వరరావు, పద్మ దంపతులు రూ.10వేలు, రావుల విద్యాసాగర్‌రావు, గౌతమీ దంపతుల రూ.10వేల విరాళాన్ని అందించారని తెలియజేశారు. గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1500ంది భక్తులు, స్వాములు అన్నదానానికి స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పోలీసు కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఘననివాళి

సారపాక, ప్రభాతవార్త ::



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య 13వ వర్ధంతి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పోలీస్ కృష్ణయ్య అని కొనియాడారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ ఆమర్ణ దీక్ష ప్రారంభం చేసి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో మొదలైనప్పుడు ఆంధ్ర పెత్తం దారులు కుట్రలు పన్ని ఆ దీక్షను భగ్నం చేశారని, అవి చూసి విద్యార్థి నాయకుడు శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని కాల్చుకొని హాస్పిటల్ పాలు అయ్యారు. ఇవ్వని కృష్ణయ్య చూసి చలించి పోయారని, ప్రభుత్వం ఉద్యోగంలో ఉన్న నేను అమరుడు అయితే ప్రభుత్వం కళ్ళు తెరుస్తుంది అని లైసెన్స్ రివాల్వర్‌తో సెల్ టవర్ ఎక్కి జై తెలంగాణ అని కాల్చుకొని అమరుడు అయ్యాడని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద పెట్టాలని బీసీ సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి సాంబ, విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయిరామ్, వల్లేపు రోహిత్, మండల బీసీ నాయకులు మహంకాళి అనంతరాములు, నాగరాజు, బహుజన నాయకులు, ముత్తయ్య, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేటి యువతకు ఆదర్శం

**-జడ్జి నీలిమ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం జ్యూడిషల్ న్యాయస్థానం ప్రాంగణంలో కానిస్టిట్యూషన్ డే 26 నవంబర్‌ని వీక్ ఆఫ్ కానిస్టిట్యూషనల్ నవంబర్ 26 నుండి డిసెంబర్ 2 వరకు రాజ్యాంగ అవతరణ వారోత్సవాలులో భాగంగా గురువారం నిర్వహించినట్లు న్యాయమూర్తి ఎం.నీలిమ తెలియజేశారు. రాజ్యాంగం విలువలు కాపాడుకునే బాధ్యత అందరిపై ఉన్నదని, డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అవులూరి సత్యనారాయణ, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, మిగతా న్యాయవాదులు, అబ్కారి కోర్టు కానిస్టేబుల్ ఎండి.అలీమ్, కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకు తలమానికంగా మధిర అభివృద్ధి

**-పట్టణ సుందరీకరణ పై ప్రత్యేక దృష్టి -త్వరలో రూ. కోట్లు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న కేటీఆర్**

## విలేకరుల సమావేశంలో కమల్‌రాజు వెల్లడి

*మధిర, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*



మధిర ప్రాంత చరిత్రకు తలమానికంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పేర్కొన్నారు. మధిర పట్టణంలో నూతనంగా నిర్మిసునతన్న 100పడకల ఆస్పత్రి మధిర చెరువు అభివృద్ధి పనులను, ఇంటి గ్రేటెడ్ మార్కెట్ భవన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... మధిర ప్రాంత గత చరిత్రకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమని కేసీఆర్ ఈ ప్రాంతంపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులను కేటాయిస్తూ వస్తున్నారని లింగాల అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో రూ. 100ల కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గ కేంద్రంగా 100పడకల ఆస్పత్రితో పాటు ఇంటిగ్రేటేడ్ మార్కెట్ భవనాన్ని పర్యాటకంగా మధిర చెరువును అభివృద్ధి చేసుకోవడం కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ద్వారా పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిధులను కేటాయించడం జరిగిందని ఈ పనులు పూర్తికానున్నాయని లింగాల పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీలో ఇప్పటికే అంబేద్కర్ సెంటర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పాలకవర్గం నిర్ణయించడం జరిగిందని, అలాగే అంతర్గత రహదారుల నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ప్రతిపాధనలు సిద్ధం చేయడం జరిగిందని, నిధుల కేటాయింపుకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సానుకూలంగా ఉన్నారని లింగా పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి నుండి బయ్యారం వరకు అక్కడి నుండి మోటమర్రి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా మడుపల్లి చెరువు పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు ఈ రోడ్డు నిర్మాణం వలన సమీప గ్రామాలతో పాటు బోనకల్ మండలానికి రహదారి మార్గాన్ని అభివృద్ధి చేసినట్లు అయిందని లింగాల కమల్‌రాజు తెలిపారు. మధిర పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా మాతా శిశు సంక్షేమం కోసం భవనాల నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నిధుల కేటాయింపు చేయడం జరిగిందని లింగాల తెలిపారు. మధిర నియోజకవర్గంతో పాటు మధిర మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత అభివృద్ధికై మంత్రులు ఇచ్చిన హామీ మేరకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా తాము చేస్తున్న ప్రతిపాధనలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావులు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి మంత్రి కేటీఆర్‌తో పాటు ఇతర మంత్రిత్వ శాఖల నుండి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నారని లింగాల కమల్‌రాజు తెలిపారు. త్వరలోనే రూ. కోట్లతో చేపడుతున్న అభివృదినద పనులు పూరినత కానున్నాయని, వీటితో పాట కొత్తగా ప్రతిపాధించిన పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ మధిరలో పర్యటించి ప్రారంభించనున్నారని లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. తమ హాయాంలో మదిరలో చిరస్మరణీయమైన అభివృద్ధి జరుగుతుండడం గర్వంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ అన్నారు. అడిగింది తడువుగా తమకు అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరుకు కృషి చేస్తున్న మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, వైవి అప్పారావు, ఆత్మ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, తెరాస మండల పట్టణ బాధ్యులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, తాళ్ళూరి హరీష్, బీవీఆర్, కరివేద సుధాకర్, కూన నరేందర్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, మెడికొండ కిరణ్‌లతో పాటు పలువురు నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## ఎయిడ్స్ ర్యాలీలో జడ్జీ కార్తికరెడ్డి, వైద్య అధికారి అనిల్

*మధిర,డిసెంబర్ 1, ప్రభాతవార్త :*





ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం వైద్య సిబ్బంది, వైద్యులు ర్యాలీ నిర్వహించారు. మధిర ప్రభుత్వ హాస్పిటల్‌లో డా॥అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్ ర్యాలీలో మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి కార్తికరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.... ప్రపంచాన్ని పీడీస్తున్న హెచ్ఐవి/ఎయిడ్స్ వైరస్ నుంచి మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. ఈ వైరస్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాట అప్రమత్తం చేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. వైద్యాధికారి కనకపూడి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.... రక్తమార్పిడి సమయంలోనూ, సురక్షితమైన సంభోగము, సురక్షితమైన సిరంజీలు ఉపయోగిస్తూ హెచ్ఐవి వైరస్ బారిన పడకుండా ప్రజలు జాగ్రతనత వహించాలని, పాజీటీవ్ వచ్చిన వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా మంచి డ్రగ్స్ ఇస్తున్నామని, భయపడవల్సిన అవసరం లేదని, వైరస్ లోడును తగ్గించుకోవచ్చని తెలిపారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు హెచ్ఐవి పై ఆరోగ్య అవగాహన కల్పించాలని, ప్రతి గర్భినీ స్త్రీకి హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ అనూషరెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పుష్పలత, శ్రీనివాస్‌రావు, వెంకటేష్, శశిధర్, సుదర్శన్, అడ్వకేట్ ఎం సతీష్, పీఎల్‌వీ వై సుజాత, ఐసీటీసీ ఇన్‌చార్జీ సాల్మన్‌రాజు, ఎల్‌టీ శ్రీనివాస్, మాటూరుపేట, దెందుకూరు, మధిర హాస్పిటల్స్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

*బోనకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలతో మమేకమై అందరికి అవగాహన కల్పిస్తూ గ్రామ పంచాయితీ ముందు మానవహారంగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీనిపై ముఖ్యంగా యువతీ యువకులకు సంక్రమిస్తుంది. అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్‌పై ముఖ్యంగా యువకులు అప్రమత్తంగా ఉంటూ తమ తమ గ్రామాల్లో అవగాహన కల్పించవల్సింది అని పీఎస్సీ వైద్యాధికారి డా॥ బాలకృష్ణ, సీహెచ్‌వో శ్రీనివాసరావులు అవగాహన కలినపంచారు. విద్యార్ది దశ నుండి పాఠవాల కళాశాలలో దీనిపై అవగాహన కల్పించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి/ఎయిడ్స్ 4 రకాలుగా వ్యాపినత చెందుతుంద.ఇ మొదటిది కలుషితమైన సూదులు,సిరంజీలు వలన, అనైతిక లైంగిక సంబందాల వలన కలుషితమైన రక్తమార్పిడి ద్వారా గర్భిణీ తల్లి నఉండి పుట్టబోయే బిడ్డకి ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాఖాధికారి డా॥ ఎన్ బాలకృష్ణ, సీహెచ్‌ఓ పి శ్రీనివాసరావు, జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ నళిని, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, న్యూజూనియర్ కాలేజ్ సిబ్బంది, సూపర్‌వైజర్, ఎం దానయ్య స్వర్ణమార్తా, డీఈవో నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్‌పివోయు రామకృష్ణ, అధ్యాపక, సిబ్బంది, ఏఎన్ఎమ్స్, ఆశాలు పాల్గొని విజయవంతం చేశారు.




## ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ




*ఎర్రుపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బనిగండ్లపాడులో కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగింది. ఈ ర్యాలీలో ఎయిడ్స్‌పై అవగాహన కరపత్రాలను సొసైటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.... గత 2సంవత్సరాలుగా కరోనా వలన ప్రజలలో అవగాహన లోపించిందని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అంజర్ అహ్మద్, వైద్య శాఖ అధికారి రాజు, వెంకటలాల్, సొసైటీ అధ్యక్షురాలు వి అనూష, కళాశాల అధ్యాపకులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, కృష్ణారెడ్డి, కనకవల్లి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్దానం హుండీ లెక్కింపు



*ఎర్రుపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలంలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్దానం జమలాపురం నందు భక్తులు సమర్పించిన కానుకల హుండీలు గురువారం కె జగన్‌మోహన్‌రావు కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో లెక్కించగా 72రోజుల కాలమునకు గాను రూ. 40,85,701లు ఆదాయం వచ్చింది. దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్ సమతలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్దానం ఫౌండర్ ట్రస్టీ ఉప్పల కృష్ణమోహన్‌శర్మా, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కె విజయకుమారి, సిబ్బంది, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.








# రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

మంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

రైతులపక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, దేశంలోనే అధిక వరి సాగు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్ శాంతి, ఏఎంసీ చ ఐర్మన్‌భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, తహసీల్దార్ వనమా రామకృష్ణ, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, డీసీఎస్‌వో



మల్లికార్జునబాబు, డీసీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనరుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతుల పక్షపాతి మన సీఎం కేసీఆర్ అని, ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అనానరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఏఎంసీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంఆర్‌వో నాగరాజు, ఏడీ కరుణశ్రీ, ఎంపీటీసీ మూర్తి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రేంజర్ శ్రీనివాసరావు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం: ఆదివాసీ

చంద్రుగొండ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



చంద్రుగొండ రేంజర్ శ్రీనివాసరావు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు అన్నారు. ఎర్రబోడు గ్రామంలో నివాసం ఉంటున్న గొత్తికోయలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరామర్శించారు. హత్యను ఖండిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో షెడ్యూల్ భూభాగంలోని హక్కుల్ని చట్టాన్ని అమలు చేసి ఉంటే నేడు ఇలాంటి హత్యలు జరిగేటి కావని, కానీ కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు చట్టాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఆదివాసీల బావిని కూడా ధ్వంసం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం నరసింహదొర, నూపా సీతయ్య, పూనెం సురేష్, ఊకె చైతన్య, వరుస ప్రకాష్, రాజేష్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

జూలూరుపాడు, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:




ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం జూలూరుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుంచి ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డాక్టర్ శ్రీధర్, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, రత్నకుమార్, హెచ్‌వీ సుభద్ర, కృష్ణ, జానకీరాంలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజావాణి

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:




జిల్లా ఎస్పీ వినీత్ ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకన్నారు. ఉదయం 11.30 గంటల నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి మొత్తం 22 ఫిర్యాదులు, సమస్యలను స్వీకరించడం జరిగిందని అన్నారు. బాధజతుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులు చర్యలు చరేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. 8 మంది భూ తగాదాలు, ఏడుగురు వ్యక్తి గత, ఫ్యామిలీ సమస్యలు, మరో ఏడుగురు ప్రజా సమస్యల గురించి తెలుపుకుకున్నారు. వెంటనే వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ నరేందర్‌రెడ్డి సస్పెండ్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ నరేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బెల్టు షాపులకు పెద్ద మొత్తంలో మద్యం తరలిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదనే కారణంగా ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డిపై ఈ సస్పెండ్ వేటు పడినట్లు తెలుస్తోంది.

## మాలల ఆత్మీయ సమ్మేళనానికి అందరూ పాల్గొనాలి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీలోని రామవరం ఎనిమిదో వార్డులో ఈ నెల 4వ తేదీ ఆదివారం గరీబ్‌పేట సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మద్యాహ్నం 12 గంటలకు మాలల ఆత్మీయ సమ్మేళనం జరపనున్నట్లు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ తెలిపారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ఆహ్వానం పలికారు. ఐకమత్యమే వమాబలం అని రామవరం ప్రాంతంలో ఉన్నటువంటి, ప్రశాంతినగర్, టూ ఇంక్లైన్ పంచాయతీల్లో ఉన్న ప్రతీ ఒక్క మాల కుటుంబం, కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్పన, వసుంధర, వాకపల్లి హరినాథ్, బూసుమళ్ల కనకరాజు, రంగారావు, సోమరాజు, మూర్తి పురుషోత్తం, రమేస్, నేరేడు మల్ల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన కోలిండియా ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ పోటీలు

కొత్తగూడెం/స్పోర్ట్స్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రెండవ రోజు కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ పోటీలు ఉత్కంఠగా కొనసాగుతున్నాయి. గురువారం ముఖ్య అతిథిగా జీఎం పర్సనల్ బసవయ్య హాజరయ్యారు. ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేసిన సింగరేణి సంస్థ, క్రీడలను ప్రోత్సహించడంలో ఎటువంటి సౌకర్యాలనైనా కల్పించడానికి సిద్ధంగా ఉందని జీఎం ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీ.జీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీనియర్ పీవోలు గట్టు స్వామి, సుశీల్‌కుమార్, శివకుమార్, టీబీజీకేఎస్ ప్రతినిధులు సోమిరెడ్డి, జేబీ మోహన్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు, క్రీడాభిమానులు, వివిధ స్కూల్ పిల్లలు భారీగా తరలి వచ్చి సింగరేణి జట్టును ఉత్తేజపర్చారు.



## 10 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సీపీఆర్‌ఎంఎస్ మెడికల్ కార్డుల రెన్యువల్ కోసం ఈ ఏడాది నవంబర్ 2022 నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రమాణ్ సమీకృత పోర్టల్ ద్వారా సమర్పించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసింది. ఇదే ప్రథమ సంవత్సరం అయినందు వల్ల ఈ ఒక్కసారికి విశ్రాంత ఉద్యోగులు తమ వీలును బట్టి డిజిటల్ మాధ్యమంలో గానీ, లేదా ఇంతకు మునుపు ఉన్న పద్ధతిలో కానీ లైఫన సర్టిఫికెట్ సమర్పించే సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు. వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లైఫ్ సర్టిఫికెట్ పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని జీఎం పర్సనల్ బసవయ్య సూచించారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను బలోపేతం చేసే దిశగా

కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ సెక్రటరీ, జీఎం పర్సనల్ బసవయ్య ఆధ్వర్యంలో హేమచంద్రాపురం సెయింట్ విన్సెంట్ హైస్కూల్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని స్కౌట్స్ దీక్షా స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుశీల్‌కుమార్, డీవోసీ వి.వెంకటస్వామి, హైస్కూల్ స్కౌట్ మాస్టర్ ఎండీ అక్బర్, గైడ్ కెప్టెన్ నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 7,8 తేదీల్లో హైదారబాద్‌లో పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ పాల్వంచ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో పీడీఎస్‌యూ జరిగే 22వ మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షురాలు సంధ్య మాట్లాడుతూ... ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గత కార్యక్రమాలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం కోసం రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తుందని అన్నారు. రంగవల్లి, రవిచంద్ర, నవదీప్, శ్రీకాంత్, కే.శ్రీను, సౌజన్య, వాసు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చు

**- జిల్లా ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో పోలీసు ఉద్యోగాల శిక్షణ అభ్యర్థులకు ఏరాపటు చేసిన శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ నెల 8 నుంచి ప్రారంభం



కానున్న శరీర దారుఢ్య పరీక్షల ప్రక్రియ కోసం ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల కోసం గత నెల రోజుల నుంచి జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాలతో శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ ఒక్క అభ్యర్థి కూడా పోలీస్ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. దృఢ నిశ్చయంతో సంకల్పంతో కష్టపడి సాధజస్తే విజయం మీ ముందుకు వస్తుందని అన్నారు. ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయడంలో ఖాకీ యూనీఫాం ధరించి విధులు నిర్వర్తించే పోలీసులకు దక్కే గౌరవం మరే ఇతర శాఖలో దక్కదని సూచించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ట్రైనింగ్ ఇంచార్జి ఆర్ఐ నాగేశ్వరరావు, ఆర్ఐలు సోములు, కామరాజు, దామోదర్, సుధాకర్‌లు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో ఎయిడ్స్ ర్యాలీ

చండ్రుగొండ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా చండ్రుగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై వైద్య సిబ్బంది ప్లకార్డులతో ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, చంద్రకళ, పద్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఎల్‌టీ కిరణ్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో ఉద్యోగులను కలిసిన రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో ఉద్యోగులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలిశారు. వారికున్న సమస్యలను రజాక్‌కు కార్మికులు చెప్పడంతో వాటిపై హెచ్‌వోడీ టి.శ్రీకాంత్‌ను కలిసి మాట్లాడారు. చలి విపరీతంగా పెరగడంతో షిఫ్టుల్లో పనిచేసే టెక్నీషియన్లు, హెల్పర్లు, డ్రైవర్లకు చలికోట్లు ఇవ్వాల్సిందిగా, పంపు సెక్షన్ ఫ్యాబ్రిక్ సెక్షన్లలో ప్లేడేలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, ఎలమందల రవి, ఈశ్వరరావు, రూపట్ కుమార్, కేవీ రెడ్డి, ఐమన్స్, పీఆర్సీ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చండ్రుగొండ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:




రానున్న ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భూక్యా ప్రసాద్ అన్నారు. మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో బూత్ కమిటీలు వేసి ప్రజల్లోకి బీజేపీని తీసుకెళ్లాలని, అదే విధంగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి వాటిని వినియోగించుకునే విధంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో గొట్టిపల్లి శ్రీనివాస్, విశ్వేశ్వరరావు, గుగులోత్ మోహన్ నాయక్, నల్లమోతు రఘుపతిరావు, గుగులోత్ జ్యోతి, నీలవర్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు భూక్యా రాంపండు, ఉపాధ్యక్షుడు రాజేష్, గుగులోత్ రాంబాబు, బానోత్ బాలు, గుగులోత్ కిరణ్, నరేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్లిన కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:

41 రోజుల నియమ నిష్టలతో దీక్ష చేసి గురువారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు 14 మంది దీక్షాపరులు శబరిమలైకు తరలి వెళ్లారు. పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన పూజారి బృందా వనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకున్నారు. కొత్వాల తో పాటు బేతంశెట్టి విజయ్, గంగుల త్రిదేవ్, చిన్న పండు, లింగంపల్లి సంతోష్‌రెడ్డి, ప్రదీప్, నీలం శ్రీనివాస్, గంజి సతీష్, పోతన రోహిత్, పొందూరు శ్రీకాంత్, అలిగేటి మధు, గారపాటి రామారావులు ఉన్నారు.

## డబుల్ ఇళ్లు వెంటనే ఇవ్వాలి

ములకలపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికులకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ వీరభద్రానికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పెరిగిన ధరలతో భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా వెనుకబడుతున్నారని, వెంటనే కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివాహ ప్రసూతి సహాయకులకు సీనియారిటీ కార్డులు తొలగించి సాయం రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికుల సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాద మరనానికి రూ.10లక్షలు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, మండల కార్యదర్శి ఒరుగంటి శ్రీను, మండల అధ్యక్షుడు సూరం పుల్లారావు, సీనియర్ నాయకులు ఎస్‌కె.మస్తాన్, పొక్కిలి దానియేలు, కోండ్రు నాగరాజు, సంగు శ్రీను, వేముల శివప్రసాద్, దానే సాధిక్, మడివి మల్లేష్, కోండ్రు నర్సింహారావు, పొక్కిలి సుధాకర్ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా నరాటి

కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:





ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా నరాటి ప్రసాద్, కార్యవర్గ సభ్యుడిగా గుత్తుల సత్య నారాయణలు ఎన్నికయ్యారు. ఇటీవల యాదగిరి గుట్టలో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో జిల్లాకు చెందిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మరోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరితో పాటు పది మందిఇ చోటు లభించింది. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక చట్టాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

## మృతుల కుటుంబాలకు పొంగులేటి పరామర్శ

పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:



మండలంలోని కిన్నెరసాని, రాజాపురం, పూసలతండా, కోడిపుంజుల వాగు, సూర్యాతండా, దేవిజాతండా, తోగ్గూడెంతండా, జగన్నాథపురం, నాగారం కాలనీ, రంగాపురం, కేశవా పురం, సీతానగరకాలనీ, బసవతారక కాలనీ, వీరునాయక్ తండాల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఊకంటి గోపాలరావు, తాళ్లూరి బ్రహ్మయ్య, యర్రంశెట్టి ముత్తయ్య, జాలె జానకీరెడ్డి, తుమ్మల శివారెడ్డి, సర్పంచ్‌లు కోరం అర్జున్‌రావు, సాధు నాయక్, అజ్మీరా నేజి, కొంగర అప్పారావు, తాళ్లూరి షణ్ముఖ చారీ, టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, తాండ్ర నాగబాబు, పరిపతి, భద్రయ్య, వడ్డెం సతీష్, పాల్గొన్నారు.

# శ్రీరాగా... ప్లే గ్రౌండ్ ఎక్కడ.?

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:

'మా పాఠశాలలో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నాం... హైయర్ ఎడ్యుకేషన్... హై స్టాండర్డ్... మంచిఫ్యాకల్టీతో విద్యాబోధన... ఐఐటీ స్థాయిలో శిక్షణ ఉంటుంది... ప్రతీ రోజు తరగతులతో పాటు విద్యార్థులకు ఆటవిడుపులో భాగంగా మంచి క్రీడా మైదానం ఉంది..." అంటూ తల్లిదండ్రులకు ఒప్పించి వారి పిల్లలను తమ పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నారు. తీరా జాయిన్ అయిన తరువాత అయినా ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దు... ఆటలెందుకు అండి... మా స్కూల్‌లో వచ్చినప్పటి నుంచి తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు క్లాసులు అయిన తరువాత ప్రత్యేక స్టడీ అవర్స్‌ని ఏర్పాటు చేశాం... అందరూ తప్పక చదువుకోవాల్సిందే.. అందుకే గ్రౌండ్ ఏర్పాటు చేయలేదు... అంటూ చెప్పడం వల్ల తల్లిదండ్రులు కూడా ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. అయినా తమ పిల్లల భవిష్యత్తు కోసమే కదా వారు ఆలోచిస్తున్నారనుకొని గమ్మున ఉంటున్నారు. కానీ ప్రైవేట్ పాఠశాలకు అనుమతులు మంజూరు కోసం ధరఖాస్తు చేసుకునే సమయంలో ఖచ్చితంగా పాఠశాలకు క్రీడా మైదానం ఉండాలనే నిబంధనల ఉండటంతో తాము తమ పాఠశాల ఆవరణలోనే గ్రౌండ్‌ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పి అనుమతులు తీసుకున్న తరువాత అసలు పిల్లలు ఆడుకునే సమయాన్ని కూడా ఇవ్వడం లేదు. ప్రతీ పాఠశాలలో ఆఖరి పిరియడ్ ఆటలకు కేటాయిస్తారు. ఆ సమయంలో పిల్లలు కొద్దిసేపు ఆడుకొని ఇంటికి వెళ్లిపోతారు.

మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా హైస్కూల్‌లో క్రీడా మైదానం ఎక్కడుందో కూడా కనిపించడం లేదు. పాఠశాలలో ఒక అరగంట సేపైనా పిల్లలను ఆడించాలంటే ఎలా ఆడిస్తారు.? స్కూల్ కాంపౌండ్ దాటితే రోడ్డు ఉంది... ఆ రోడ్డుపై ఆడిస్తారా.? లేదా ఎవరి తరగతి గదుల్లో వారినే ఆడిస్తారా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలకు ఉండాల్సిన క్రీడా మైదానం లేకపోవడంతో పిల్లలు ఆడుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా పాఠశాలను ఏర్పాటు చేసి కనీస నిబంధనలు కూడా పాటించడం లేదని, విద్యాశాఖ అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.

**- ఎలాంటి విచారణ లేకుండానే అనుమతులు ఇచ్చేశారా.?**

ఒక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నాము... అనుమతులు మంజూరు చేయాలని ఎవరైనా ధరఖాస్తు చేసుకుంటే విద్యాశాఖ అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలి. ఏదైనా పొరపాట్లు ఉన్నా, అనుమానాలు ఉన్నా వెంటనే అధికారులు పాఠశాల భవనాన్ని పరిశీలించక తప్పదు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విశాలమైన తరగతులు ఉన్నాయా లేవా, తరగతి గదుల్లో గాలి, వెలుతూరు సక్రమంగా ఉందా లేదా, టాయిలెట్స్, ప్లే గ్రౌండ్ ఇలా అన్ని వసతులు ఉన్నాయా లేదా అంటూ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తరువాత ఒకే అనుకుంటేనే అనువ ుతులు మంజూరు చేస్తారు. కానీ శ్రీరాగా స్కూల్‌లో అవేమీ లేకపోయినా అనుమతులు ఎలా ఇచ్చారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలు విచారణ జరిపారా.. లేదా విచారణ లేకుండానే అనుమతులు ఇచ్చేశారా... ఇస్తే నిబంధనలను అతిక్రమించి అధికారులు ఎలా నిబంధనలుఇచ్చి ఉంటారు... అధికారులు ఏమైనా లంచం తీసుకొని సంతకాలు చేసి ఉంటారా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**– ఇరుకు గదుల్లోనే తరగతులు**

ఒక తరగతి గదుల్లో సుమారు 40 మంది విద్యార్థుల వరకు ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు, కానీ ఇక్కడ మాత్రం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ఒకే తరగతి గదిలో కూర్చొబెట్టి ఇరుకుగా ఉన్నా కానీ తరగతులు కానిచ్చేస్తున్నారు. ఉన్న బిల్డింగ్‌లోనే పైన అంతస్తులో హాస్టల్‌ను కూడా నిర్వహిస్తుండటంతో ఇక విద్యార్థులు నానా యాతన పడుతున్నారని తల్లిదండ్రులు చెప్తున్నారు. ఇరుకు గదుల్లోనే తరగతులు నిర్వహించడం ఏంటని ప్రశ్నించినా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. అయితే అధికారులు ఒక్కసారి కూడా ఈ పాఠశాలవైపు కన్నెత్తి చూడటం లేదా అంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

**– పాఠశాలకు, హాస్టల్‌కు అనుమతులు ఎవరిచ్చారు..**

మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా స్కూల్‌తో పాటు హాస్టల్ నిర్వహణకు అనుమతులు ఎవరిచ్చారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలకు క్రీడా మైదానం కూడా లేదు. అయినా కానీ తరగతులు నిర్వహిస్తూ ఏదో నెట్టుకొస్తున్నారులే అనుకుంటే ఇక హాస్టల్ నిర్వహణ కూడా చేస్తున్నారు. పాఠశాలనే ఇలా నిర్వహిస్తున్నారంటే హాస్టల్‌ని ఎలా నిర్వహిస్తున్నారంటూ పలువురు చెప్పుకుంటున్నారు. ఎలాంటి వసతులు కల్పించకపోయినా ఫీజుల వసూళ్లలో మాత్రం ఎలాంటి తగ్గింపు ఉండదంటూ, ఒకవేళ ఎవరైనా ఫీజులు కట్టలేకపోతే వారిని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కొంతమంది తల్లిదండ్రులు చెప్తున్నారు.

**– పర్మిషన్ ఇచ్చినా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తున్నారా.?**

అయితే హాస్టల్‌కు అనుమతి ఇచ్చిన తరువాత పర్మిషన్ ఇచ్చిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఒక్కసారైనా తనిఖీ చేసి ఉండరనేది అందరికీ తెలుసు. ఎందుకంటే సీజన్ మారిన తరువాత సీజనల్‌గా పిల్లలకు ఏయే రకాల ఆహార పదార్ధాలు అందిస్తున్నారు, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయి, పిల్లలకు మంచి ఆహారం పెడుతున్నారా లేదా అని పరిశీలించాల్సిన అధికారి జాడే లేకుండా పోయిందని పలువురు చెప్తున్నారు. ఏదైనా జరిగి ఫుడ్ పాయిజన్ అయితే ఎలా అంటూ సదరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తీరుపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**– పూర్తి విచారణ చేయిస్తాం : డీఈవో సోమశేఖరశర్మ, కొత్తగూడెం**

శ్రీరాగా స్కూల్‌కు గ్రౌండ్ లేకపోవడం, ఇరుకు గదుల్లో విద్యాబోధన అనే అంశాలపై పూర్తి విచారణ చేయిస్తాం. వెంటనే ఎంఈవోను అక్కడికి పంపించి వివరాలు తెలుసుకొమ్మని ఆదేశిస్తాను. నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. హాస్టల్ నిర్వహణను కూడా తనిఖీ చేస్తాం.

# పొట్ట కొట్టకండి.. రోడ్డుకీడ్చకండి

**-వీధిన పడ్డ తోపుడు బండ్ల వ్యాపారులు**

**-చిరు వ్యాపారులపై ట్రాఫిక్ ప్రతాపం**

**-నగరంలో పెద్ద ఎత్తున ప్రదర్శన**

**-కలెక్టరేట్ ముట్టడిలో ఉద్రిక్తత**

**-న్యాయం చేయాలని డిఆర్ఓకు వినతి**

*స్తంభాద్రి,డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

ఏళ్ళ తరబడి రోడ్డు పక్కన పొట్ట పోసుకోవటానికి తోపుడు బండ్ల వ్యాపారులు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను వెళ్లదీసుకుంటున్నారు. వారిలో చాలా మంది నిరుద్యోగ యువతీ యువకులు. వారికి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో తోపుడు బండ్లే వారికి పట్టెడు అన్నం తెచ్చిపెడుతుంది. రోజువారీగా రహదారులకు ఇరువైపులా వృద్ధులు, మహిళలు సైతం ఈ బండ్లపై వివిధ రకాల కూరగాయాలు, పండ్ల వ్యాపారాలు చేస్తూ జీవనాలు సాగిస్తున్నారు. నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ప్రధానంగా వీధి వ్యాపారాల మీద ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సాకు చూపి వారిని ఎలాగైనా అక్కడి నుంచి తొలగించాలని ఒత్తిడిలు, బెదిరింపుల దోరణితో వారి మీద చూపుతున్న




ప్రతాపం అంతా ఇంతా కాదు. తాజాగా గురువారం ఖమ్మం నగరంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్క జీవనం కోసం సైకిళ్ళ మీద తట్టలు పెట్టుకొని వ్యాపారం చేసే కొందరు మండుటెండలో మురికి కాలువల మీద నాలుగు చక్రాల తోపుడు బండ్లతో పండ్ల దుకాణాలు నడుపుకుంటున్నారు. వీరిలో అనేక మంది దివ్యాంగులు, వృద్ధులు సైతం ఉన్నారు. మరో వైపు రోడ్ల పక్కన పూలు అమ్ముకునే వారిని సైతం ట్రాఫిక్ పేరుతో అక్కడ బండ్లు పెట్టడానికి వీలు లేదంటూ తొలగించారు. తమకు వేరే మార్గం లేక ప్రత్యామ్నాయ స్థలాలు చూపనందు వల్ల వందలాది మంది వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఏకువ జామునుంచి తట్టా, బుట్టా సర్దుకొని ఇల్లు వదిలి రోడ్ల మీదకు వచ్చి రోడ్ల పక్కన, మురికి కాలువల మీద, సందుల్లో,గొందుల్లో వ్యాపారాలు సాగిస్తున్న వీరి పట్ల ప్రభుత్వ అధికారులకు కనువిప్పు కలగకపోవడం శోచనీయం. గత కొంత కాలంగా పలుమార్లు తొలగింపులు చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో విసుగు చెందిన తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు చివరి అస్త్రంగా గురువారం నగరంలో రాజకీయాలకు అతీతంగా జెఏసీగా ఏర్పడి సుమారు 500 మంది తమకు న్యాయం చేయాలని పాత బస్టాండ్ నుంచి మొదలుకొని కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. తమ కుటుంబాలను రోడ్డు మీద పడవేయవద్దని, తోపుడు బండ్ల మీదనే ఆధారపడి జీవిస్తున్న జీవితాలను నాశనం చేయవద్దని కాళ్లా, వేళ్లా పడిన కనికరించడం లేదని జెఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. నిర్ధాక్షిణ్యంగా తోపుడు బండ్లను తొలగించడం, మాట వినని వారిపై గతంలో పలుమార్లు జరిమానాల పేరుతో చలానాలు విధించిన తీరు తెన్నులను ఈ ప్రదర్శనలో పలువురు తమ గోడును వెలిబుచ్చారు. కలెక్టరేట్ వద్ద ముట్టడి సందర్భంగా ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీశాయి. సామరస్య ధోరణిలో తమకు న్యాయం చేయాలని ప్రస్తుతం ఉన్న తోపుడు బండ్లను ఎప్పటి మాదిరిగానే వ్యాపారాలు చేసుకునే విధంగా అనుమతిచ్చి సహకరించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడును విన్నవించటానికి ప్రయత్నించిన తరుణంలో డిఆర్ఓ శిరీష ఛాంబర్‌లో కలిసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. జెఏసి వినతిపత్రాన్ని పరిశీలించిన ఆమె మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు తోపుడు బండ్ల వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లటానికి చొరవ తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో జెఏసీ నాయకులు బోడ వీరన్న, సత్యనారాయణ ,డి.వీరన్న, శ్రీను, శేఖర్, లలిత, రమణ, అమర్‌సింగ్, భద్రం, హుస్సేన్, ఆనంద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హార్వెస్ట్ పాఠశాల పిఇటికి ఉత్తమ ఎ.ఎన్.ఓ పురస్కారం

*విద్యావిభాగం ఖమ్మం,డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

75వ నేషనల్ కాడెట్ క్రాప్ రైసింగ్ డే సెలబ్రేషన్స్ 2022కు గాను ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ వరంగల్ వారు సెలక్ట్ చేసిన బెస్ట్ ఎ.ఎన్.ఒ అవార్డుకి హార్వెస్ట్ పాఠశాల ఎ.ఎన్.ఎ అండ్ పిఇటి జి. బాలకృష్ణ ఎంపికై ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ హెచ్‌వి దుబే చేతుల మీదుగా వరంగల్‌లో అవార్డు స్వీకరించిన సందర్భంగా హార్వెస్ట్ కరస్పాండెంట్ పి. రవిమారత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తమ చాంబర్‌లో బాలకృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరంగల్ రేంజ్ హెడ్ క్వార్టర్స్ వారి ఆధ్వర్యంఒల నిర్వహింబడుతున్న 11(టి), 10 (టి),ఐసిటిఆర్ అండ్ గర్ల్స్ బిఎన్, 4 ఎయిర్ వంటి బెటాలియన్ల నుండి ఎంపిక చేయబడి ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ పాఠశాలకు చెందిన బాలకృష్ణ ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అలాగే గాల్వియర్‌లో ఎ.ఎన్.ఓ గా శిక్షణ నిమిత్తం మరో పిఇటి మమతను పంపించడం జరిగిందన్నారు.

## అయితం వెంకటేశ్వర్‌రావు మృతికి సంతాపం

*కార్పొరేషన్ ప్రభాతవార్త :*

స్వాతంత్ర సమరయోధులు జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు తామరపత్ర గ్రహీత అయితం వెంకటేశ్వర్‌రావు గురువారం ఉదయం 8 గంటలకు ఖమ్మం నగరంలోని వారి గృహంలో మృతి చెందారు.ఆయన మృతి విషయం తెలుసుకున్న వెంటనే సీఎల్పి భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్‌అధ్యక్షులు జావేద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్‌రావు తదతరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వరంగ సంస్థలను ప్రజాపోరాటలతోనే కాపాడుకుంటాం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*



ప్రభుత్వరంగ సంస్థలను ప్రజా పోరాటాలతోనే కాపాడుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారిలు అన్నారు. గురువారం స్థానిక సీపీఐపార్టీ కార్యాలయంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరంచేస్తూ ప్రజాధనాన్ని వృధాచేస్తుందన్నారు. హింధుత్వం ఎజెండా పేరుతో దేశప్రజలను మతంమత్తులో రెచ్చగొట్టడం బీజేపీకి పరిపాటయ్యిందన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పనిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజాసమస్యల కోసం సీపీఐ పనిచేస్తుందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజాపోరాటాల్లో రాజీ పడేదే లేదన్నారు. మున్నా లక్ష్మీకుమారి, అనంతనేని పాల్గొన్నారు.

## దుర్గ్యాల సుధాకర్‌ను పరామర్శించిన షాబీర్‌పాషా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్సచేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్‌ను జిల్లా కార్యదర్శి ఎస్కె.షాబీర్‌పాషా గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జంగం మోహన్‌రావు, రేసు ఎల్లయ్య, అనంతనేని సురేష్, వాగబోయిన రమేష్, హనుమంతరావు, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చెత్త సేకరణకు కదలని పంచాయతీ ట్రాక్టర్లు

**సమయపాలన పాటించని కార్యదర్శులు**

**ఇంటి పన్ను వసూల్‌లో కార్యదర్శుల నిర్లక్ష్యం**

*తిరుమలాయపాలెం,డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో తడి,పొడి చెత్త సేకరణలో గ్రామపంచాయితీ కార్యదర్శులు విఫలమౌతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం రూ. కోట్లు ఖర్చు చేస్తుంటే పంచాయితీ కార్యదర్శులు సమయపాలన లేకుండా వసూనత ప్రభుత్వ లక్ష్యాలను నీరు కారుస్తున్నారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం కొక్కిరేణి ఎర్రగడ్డ, బచ్చోడుతండా, జూపేడ, కాకరవాయి,



సోలిపురం, రాజారం, పాతర్లపాడుతో పాటు పలు గ్రామాల్లో ఏలాంటి పారిశుద్ధ్య పనులు నిర్వహించకుండా గ్రామాల్లో ఉన్న సైడ్ కాల్వలో నెలల తరబడి పేరుకుపోయిన మట్టిని తీయ్యకుండా గ్రామాల్లో ప్రజలు దుర్వాసన, దోమలతో త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు రోగాల బారిన పడుతున్న పారిశుద్ధ్య పనులు చేపట్టకుండా పంచాయితీల అభివృద్ధికి పంచాయితీ కార్యదర్శులు నియమించి నెలకు రూ. 30వేలు వేతనాలు ఇస్తుంటే గ్రామ పంచాయితీల్లో సమస్యల పరిష్కరించకుండా సొంత పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు. ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేవ్వరి, కార్యదర్శులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్న వారి మాటలను కూడా పట్టించుకోకుండా పంచాయితీ కార్యదర్శులు ఇష్టానుసారం విధులు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంల వరకు ఉండవల్సిన కార్యదర్శులు మధ్యాహ్నం 1గంట సమయంలో గ్రామ పంచాయితీ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. కొన్ని గ్రామ పంచాయితీలో నర్సరీలలో మొక్కలు పూర్తిగా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. ఎండిపోతే నాటుకొవచ్చని పంచయితీ కార్యదర్శులు చెపుతున్నారు. వారిదేం పోతుంది... ప్రజాధనం వృధా అవుతుంది. దీనిపై జిల్లా ఉన్నత స్ధాయి అదికారులు స్పందించి వెంటనే గ్రామ పంచాయితీలటను సందర్శించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కోటా శ్రీనివాసరావుకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎలక్ట్రీకల్‌ఫోర్‌మెన్‌గా పనిచేసి జూనియర్ ఇంజనీర్‌గా పదోన్నతిపై కొత్తగూడెం ఏరియాకు వెళ్తున్న సందర్భంగా కోటా శ్రీనివాసరావును ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం బ్రాంచి ఉపాధ్యాక్షులు వి. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఏరియాలో కోటా శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా ఉన్నారని, టీబీజీకేఎస్ బలోపేతం కోసం ఎంతో కష్ట పడ్డారని అన్నారు. ఆయన టీబీజీకేఎస్‌కు అందించిన సేవలను ఎప్పటికీ మరువురానివని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, డి. వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోత్ కృష్ణ, వర్మ, సిహెచ్‌వి రెడ్డి, సీహెచ్ అశోక్, మునిగల రమేష్, అన్ని గనులు, డిపార్టుమెంట్‌ల ఫిట్ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ పంటలను ప్రోత్సహించండి

**-సమగ్ర సస్య రక్షణ విధానాన్ని పాటించాలి**
**-మొక్కల పెంపకంలో జాగ్రత్తలు, ఆవశ్యకత**
**-రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన అవగాహన**
**-ఏడిఏ శ్రీనివాసరావు,హెచ్ఓ సందీప్‌కుమార్**

రఘునాథపాలెం,డిసెంబర్ 1 ప్రభాతవార్త: పామాయిల్ పంటలను ప్రోత్సహించి, తద్వారా మొక్కల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకొని సమగ్ర సస్యరక్షణ విధానాన్ని పాటించాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు,ఉద్యానవనశాఖ అధికారి జి. సందీప్‌కుమార్,వైరా కృషి విజ్ఞానకేంద్రం



శాస్త్రవేత్త డాక్టర్ కె.చైతన్య సూచించారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి రైతు వేదిక నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం, వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖల సమన్వయంతో పత్తి, మిర్చి,ఆయిల్‌ఫాం పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయం మీద ఆదారపడి సాగు చేస్తున్న సన్న, చిన్నకారు రైతులు భూసార పరీక్షల నుంచి పంటలు విక్రయించుకునే వరకు శాస్త్ర, సాంకేతిక విధానాన్ని తెలుసుకొని లాభాలు పొందాలని వివరించారు. రోటరీక్లబ్ వారు చేస్నున్న సేవా కార్యక్రమాలు, రైతులకు అందించాల్సిన మెళుకువలు, పత్తి,మిర్చి,ఆయిల్ ఫామ్ పంటలలో తీసుకోవాల్సిన ప్రత్యేకతల గురించి వారికి అగాహన కల్పించారు. కేవలం ఈ అవగాహన సదస్సును పంటల మీద దృష్టి కేంద్రీకరించి వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే ఇలాంటి అవగాహనలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రె కృష్ణవేణి, ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు,రోటరీ క్లబ్ అధ్యక్షులు జగన్నాధం,ప్రతినిధులు మల్లాది వాసు, కోటేరు వెంకటరెడ్డి,గొర్రె శ్రీనివాసరావు,గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసిలో రాష్ట్ర స్థాయికి త్రివేణి ఎంపిక

విద్యావిభాగం ఖమ్మం,డిసెంబర్ 1 ప్రభాతవార్త: 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌లో ఖమ్మం జిల్లా స్థాయిలో 30 నవంబర్‌న ఖమ్మం నగరంలో ఖమ్మం పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ప్రదర్శనలో జిల్లా మొత్తం నుండి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు 133 బృందాలుగా వారి ప్రాజెక్టులను వివరించారు. త్రివేణి పాఠశాలల నుండి ఇంపాక్ట్ ఆన్ బయో డైవర్సిటీ,హెల్త్ డ్యూటీ గ్రానైట్ ఫ్యాక్టరీస్ అనే అంశం మీద 9వ తరగతికి చెందిన కె. అక్షయ,డి.చందన సేకరించిన సమాచారం, రెమిడీస్ తదితర అంశాలను, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కె.రోశయ్య పర్యవేక్షణలో ప్రదర్శించారు.ఈ ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో మహబూబ్‌నగర్‌లో జరగబోవు కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ పట్ల త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి హర్షం వ్యక్తం చేశారు. త్రివేణిలో ఎల్లప్పుడు విద్యార్థులు మేథస్సుకు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. అలాగే త్రివేణి పాఠశాలల నుండి మరో బృందంగా 9వ తరగతి విద్యార్థునులు వి.శరణ్య,శ్రీనిధిలు గైడ్ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో చేసిన ప్రాకృతిక ఆహారం ద్వారా ప్లేట్‌లేట్ కౌంట్ పెంచడం, 6వ తరగతికి చెందిన హనిషారెడ్డి,రిషికలు గైడ్ టీచర్ హారిఫా ఆధ్వర్యంలో పట్టణాలలో పార్కుల పాత్ర అనే ప్రాజెక్టులు కాన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, అకాడమిక్ ఇంచార్జ్ ముస్తఫా,ఐఐటీ అకడమిక్ ఇంచార్జ్ అశోక్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొని విజేతలను అభినందించారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనలో మెలగాలి

**ఆర్‌జేసీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**
**ఉర్రూతలూగించిన ఆర్‌జేసి డిగ్రీ విద్యార్థుల ఫ్రెషర్స్ వేడుక**

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 1, ప్రభాతవార్త : స్దానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలోని ఆర్‌జేసీ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుక గురువారం ఖమ్మం ఎంబి గార్డెన్స్‌లో ఆద్యాంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు ప్రదర్శించిన ఫోక్, బ్రేక్, జానపద, కూచిపూడి, తెలంగాణ సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చప్పట్లు, ఈలలతో తమ జోష్ దాటారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎస్‌బిఐటీ, ఆర్‌జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ.... విద్యార్థులు సత్ప్రవర్దన కలిగి మంచి నడవడికను అలవచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు, పెద్దల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. ఇప్పటివరకు వేలాది మంది కళాశాల విద్యార్థులు ప్రభుత్వ అదికారులుగా కొనసాగించాలని ఆకాంక్షించారు. దీనికి నిరంతరం క్రమం తప్పకుండా కళాశాలకు హాజరౌతూ క్రమ శిక్షణతో మెలగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీపతి, ఎస్‌బిఐటీ ఎంబీఏహెచ్‌ఓడి డా॥ ఎవివి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఖమ్మం (విద్యావిబాగం, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ప్రియదర్శిని డీగ్రీ అండ్ పీజీ కళావాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ డే కార్యక్రమంలో భాగంగా కళావాలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా॥ కె నవీన్‌బాబు, ప్రిన్సిపల్ రామారావులు మాట్లాడుతూ.... ఎయిడ్స్ పట్ల విద్యార్థులు పూర్తిస్దాయిలో అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకుంటూ సమాజాన్ని చైతన్య పరచాలని సూచించారు. అనంతరం పెవిలియన్ గ్రౌండ్ నుండి వైద్య ఆరోగ్యాధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు విల్సన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు అండగా మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం,డిసెంబర్ 1 ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్ ఆధ్వర్యంలో ఐదు గ్రామాల్లో అనారోగ్య కారణాల రీత్యా మృతి చెందిన ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం కింద నగదును అందజేశారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మహ్మద్ జాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన షేక్ పకీర్ సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించారు. కోయచలక గ్రామంలో దార్ల మరియమ్మ, గుంటి రామకృష్ణ,పెరుమాళ్ళపల్లి జయమ్మ మృతుల కుటుంబాలను సందర్శించి, వారికి కూడా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాదంశెట్టి హరిప్రసాద్,గొర్రె కృష్ణవేణి,నాయకులు వైస్ ఎంపీపీ గుత్తా రవి,వీరూ నాయక్, దొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట కోతలో తూకం అమలు

**-మిరపలో చీడ పీడల అవగాహన**
**-ఇంచార్జ్ జిల్లా జెడిఏ సరిత**

రఘునాథపాలెం,డిసెంబర్ 1 ప్రభాతవార్త:



వరి పంట కోతలో ప్రయోగాత్మకంగా క్షేత్రస్థాయిలో పంట నూర్పిడి అనంతరం ఎకరాకు దిగుబడిని దృష్టిలో పెట్టుకొని అక్కడిక్కడే తూకం అమలుకు శ్రీకారం చుట్టారు. రఘునాథపాలెం మండలం బావోజితండా గ్రామంలో వీటి తీరు తెన్నులపై జిల్లా వ్యవసాయశాఖ ఇంచార్జ్ జెడిఏ డి. సరిత పలు సూచనలు చేశారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి అధికారులతో కూడిన బృందం అక్కడకు వెళ్లి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత పరిస్థితుల్లో మిరప పంటలో సోకుతున్న చీడ పీడల నిర్మూలనకు అవగాహన కల్పించారు. ప్రధానంగా పంట దిగుబడి దిశలో పీడల వ్యాధి నిర్మూలించటానికి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్‌రావు,ఖమ్మం సిపివో డిప్యూటీ స్టాటికల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపిఎస్ఓ జ్యోతి, ఏఈఓ త్రివేణి,డిఏఏఓ టెక్నికల్ ఏఓ రాజు తదితరులు పాల్గొన్నారు.






## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*



అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు తహాసీల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో అర్హులైన లబ్ధిదారులకు 68 మందికి కల్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, తహాసీల్దార్ కె.నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ముత్యంబాబు, అడపా అప్పారావు, రమాదేవి, తుంగల చంద్రకళ పాల్గొన్నారు.

## వరల్డ్ ఎయిడ్స్‌డే ర్యాలీ

**ఈ నెల 6నుంచి 22 వరకు లెప్రసీ సర్వే**

**మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు దుర్గా నరేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్‌డే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్‌పీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ దుర్గా నరేష్ మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 22 వరకు లెప్రసీ సర్వే నిర్వహించి అనుమానిత కేసులను వెంటనే వైద్య పరీక్షకు పంపాలన్నారు. ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి సర్వే నిర్వహిచాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాశంకర్, మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, లింగ్యానాయక్, స్వర్ణలత, దయామణి, పుష్పరాణి, జానకి, రాంప్రసాద్, సత్యనారాయణ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో....**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్, లియో అడ్వైజర్ గాజుల రమేష్‌కుమార్, అద్యాపకులు అనిల్‌కుమార్, డాక్టర్ అనురాధ, మహ్మద్ కరీం, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్‌చ శిరీష. సతీష్. స్రవంతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి పంటకు రెండు కాలువలకు సాగునీరు

*అశ్వాపురం,డిసెంబర్01,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి పంట సాగుకు కుందారం, చదలవాడ కాలువలకు సాగు నీరందించేందుకు చెరువుకమిటి,ఆయకట్టు రైతులు తీర్మానం చేశారు.బుధవారం మొండికుంట పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల సామావేశంలో కమిటిసభ్యులు మాట్లాడుతూ ప్రస్తుం చెరువులో 19అడుగుల నీరు వుందని,వానాకాలం నాటేసిన పొలాలు కోతలదశకు వచ్చినందున ప్రధాన తూము వద్ద లీకులు కాకుండా అరికట్టాలని, అలుగుతూమును పూడ్చాలని తెలిపారు. కమిటిసభ్యులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే లక్ష్యసాధన

**మణుగూరు ఏరియాలో 114శాతం**

**బొగ్గు ఉత్పత్తి నమోదు**

**మణుగూరు ఏరియా జీఎం**

**జీ. వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తిలక్ష్యంసాధించుటకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ రక్షణతో పని చేస్తూ ఉత్పత్తి, ఉత్పాధకత లక్ష్యాలను సాధించాలని ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డిఅన్నారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన




విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో సంస్థ నిర్ధేశించిన 10.37లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికిగాను 11.83లక్షల టన్నుల(114 శాతం) ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 15లక్షల క్యూబిక్‌మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికిగాను 15.05లక్షల క్యూబిక్ మీటర్లు తీసినట్లు, కోల్ ప్రొడక్షన్, ట్రాన్స్‌పోర్టుతోపాటు ఓబీ వెలికితీతపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అదేవిధంగా గడిచిన నెలలో బీటీపీఎస్‌కు 3.85లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు. మణుగూరు ఏరియా నుంచి మొత్తం 11.83లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని ఆయన తెలిపారు. మణుగూరు ఏరియాలో డిసెంబర్ చివరి వారంలో కంపెనీ లెవల్ 2021 సంవత్సరం 53వ సేఫ్టీ బహుమంతి ప్రధా నోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఏరియా అధికారులు డి. వెంకటేశ్వర్లు, ఎస్. రమేష్, కె. వెంకట్‌రావు, రాజేంద్రప్రసాద్, అనురాధ, అబ్దుల్ షబ్బీరుద్ధీన్, సింగు శ్రీనివాస్, జి. బాబుల్‌రాజ్, డి. నరేష్‌లు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*అశ్వాపురం,డిసెంబర్01,ప్రభాతవార్త.*

ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతనకమిటి ఎన్నిక గురువారం మొండికుంటలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.గౌరవ సలహాదారులుగా చుంచు వీరాలు,చింతపట్ల వెంకటేశ్వర్లు,పెనుముక్కల సత్యం, కోడి నాగరాజు,ఏపూరి శ్రీను,తాటిపూడి లక్ష్మణ్,అధ్యక్షులుగా సర్వ రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా దారపు శ్రీను,కార్యదర్శిగా పసుల ప్రభాకర్, కోశాధికారిగా పెనుముక్కల జగన్,ఆర్గనైజర్‌గా గొడ్డుగొర్ల వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శిగా దేవుల సంతోష్,రైటర్ కార్యవర్గసభ్యులుగా సర్వ కళ్యాణ్, పురమ సంతోష్,అమరనేని సీతారామయ్య,కార్యవర్గసభ్యులుగా తాటి సత్యం,బొబ్బల వెంకన్న,గబ్బిడాల గంగరాజు,కాశిమల్ల రాధాకృష్ణ,షేక్ జావెల్ పాషా,దేవరపు దేవేందర్,సింతొజు ఉపేంద్రచారి,బద్దం అంజిరెడ్డిలతో పాటు మరో 23మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనకమిటి సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణ కారి ్మకుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.



## మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలి

**మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవి పాదయాత్ర**



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీగా మార్చాలని కోరుతూ మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవిల ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని, 2005లో మణుగూరు మున్సిపాలిటీ మార్చడం వల్ల ఎన్నికలు లేకపోవడంతో అభివద్ధి జరగట్లేదన్నారు.ఈ పాదయాత్రలో భాగంగా ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీని గ్రామ పంచాయతీగా మార్చడం వల్ల ఉపాధి హామీ పనులతో పాటు పలు రకాల అభివృద్ధి జరుగుతుందని, వెంటనే పంచాయతీగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వాగబోయిన శ్రీను, వెంకటరమణ, నగేష్. వరదర్శి, భాస్కర్, రాము, సాంబశివరావు, మధు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో యూటీఎఫ్ జిల్లా మహాసభలు

**ఈనెల 4న ఉపాధ్యాయుల మహా ప్రదర్శన**

**విద్యా, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ**

**టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్01:*

ఈ నెల 4న మణుగూరు పట్టణంలోని జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు యూటీఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహించన్నుట్లు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు తెలిపారు. ఆయన గురువారం మణుగూరు జడ్పీ కోనఎడ్యుకేషన్ హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మహాసభలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ దుర్గాభవాని, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, రాష్ట్ర నాయకులు గొప్ప



సమ్మారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావుతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా సంఘాల నాయకులు హాజరుకానున్నారని అన్నారు. ఈనెల 4న మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా ఉదయం 9.30 గంటలకు మహాప్రదర్శన మణుగూరు పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల్లో ప్రధానంగా విద్యా, ఉపాధ్యాయ సమస్యలపైన చర్చించ జరుగుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020చ రద్దుచేసి శాస్త్రీయ విద్యావిధానం రుపొందించాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, కేజీబీవీస్కూల్స్‌లో పని చేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని, పండిట్, పీఈటీలను అప్‌గ్రేడ్‌చేయాలని, అన్ని యాజమాన్యాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్‌లతో ఈ మహాసభలో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించన్నుట్లు, మహాసభలలో ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, మేధావులు అధిక సంఖ్యంలో పాల్గొని జయప్రదంచేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కిషోర్‌సింగ్, జిల్లా కార్యదర్శి రాము, ఇంద్రసేనారెడ్డి. బాస్కర్‌రావు, కిరణ్ శ్రీనివాస్, రాజారావు, విజయభాస్కర్, సూర్యనారాయణ, మీరా హుస్సేన్, కారం సీతారామయ్య, కుమారస్వామి, స్వరూపరాణిలు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



సింగరేణి ఇల్లెందు ఏరియాలో నవంబర్ నెలలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ – 2022 నెలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 4.68 లక్షల టన్నులకు గాను, 4.68 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం వంద శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 2.77 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.90 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పి ద్వారా 1.51 లక్షల టన్నులు, మొతతం 5.18 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని జీఎం తెలిపారు. నవంబర్ నెలలో 76 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లను జీఎం ప్రత్యకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## ఇల్లెందులో న్యాయవాదుల నిరసన



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాది సయ్యద్ యాకూబ్ జహీర్‌పై బుధవారం జరిగిన దాడికి నిరసనగా ఇల్లెందు కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. న్యాయవాదిపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, అదే విధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం తేవాలని ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాండూరి మేశ్వరరావు డిమాండ్ చేశారు. న్యాయవాదిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అదే విధంగా భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరగకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా ఒకరోజు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దంతాల ఆనంద్, పి.బాలకృష్ణ, పి.గోపినాథ్, సీహెచ్ అరుణ, బి.ఊర్మిళ, ఎం.సౌమ్య, ఎస్.సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్, అజ్మీర్ రమేష్, రబ్బాని, పి.యాకయ్య, జయప్రకాష్, ఐలయ్యలు పాల్గొన్నారు.

## 108 మందికి రగ్గుల పంపిణీ



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 1*

మండల పరిధిలోని మల్లవరంకు చెందిన బి ఆంజనేయులు కుమారై జన్మదినాన్ని పురస్కరించుకుని 108 మంది నిరుపేదలకు చలిని తట్టుకునే రగ్గులు పంపిణీ చేసారు. బాలభారతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమం లో మాజీ గవర్నర్ కాపా మురళీకృష్ణతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

*సత్తుపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

పట్టణ శివారులోగల జేవీఆర్ పార్కు ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ చైర్మన్ అడపా సాయి కృష్ణ ప్రసాద్ కమిటీ బాధ్యులు దోసపాటి రాజా, మొరిశెట్టి శివ, ఓబిలిశెట్టి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో స్వామివారికి వేకువ జామునే అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాలను ఓబిలినేని శైలేంద్రా లీల రూ. 7516, , లింగం కిరణ్ కుమార్, విజయలక్ష్మీలు స్వామివారికి మకర తోరణం నిమిత్తం రూ. 5,116 లు కమిటీ చైర్మన్ అడపా సాయి కృష్ణ ప్రసాద్., కమిటీ బాధ్యులు దోసపాటి రాజా, మొరిశెట్టి శివలకు అందజేశారు. రాత్రి స్వామివారికి పల్లకి సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## ప్రజాభీష్టం మేరకు పోచమ్మగుడిని పునర్నిర్మిస్తాం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పురపాలకం పరిధిలోని 2వ వార్డులోగల పాతపోచమ్మ ఆలయాన్ని భక్తుల అభీష్టం మేరకు పునర్నిర్మాణం చేస్తామని వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, మాజీ కౌన్సిలర్ సూర చంద్రయ్య, బస్తీ వాసులు చేకూరి ఈశ్వరయ్య, మురళికృష్ణ అన్నారు. గురువారం ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోచమ్మగుడి ప్రధాన రహదారికంటే దిగువన ఉన్నందున వర్షం నీరంతా గుడిలోకి ప్రవేశిస్తుందన్నారు. గత 15 ఏళ్ల క్రితమే గుడిని పునర్నిర్మాంచాలని ప్రయత్నాలు సైతం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. బొబ్బిలి అజయ్ వార్డు కౌన్సిలర్ ఉన్న సమయంలో పోచమ్మగుడిని పునర్నిర్మాణం చేపడుతామని పేర్కొన్న విషయాన్ని తెలిపారు. పోచమ్మ విగ్రహం పోగుల రాజయ్య, మరికొందరి దాతల సహాయంతో గుడినిర్మాణం జరిగిందని అన్నారు. గుడి పునర్నిర్మాణంలో ఎటువంటి రాజకీయాలు లేవని భక్తుల అభీష్టం మేరకే గుడికి పూర్వవైభవం తీసుకురావాలని అంతే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా గుడిలో ఎటువంటి పూజలు సైతం నిర్వహించడం లేదని పేర్కొన్నారు. బస్తీవాసులందరూ గుడిని పునర్నిర్మించాలని పేర్కొనడం వల్లనే దాతల సహాయంతో గుడి పునర్నిర్మాణం చేపట్టాలని ముందుకొచ్చినట్లు తెలిపారు. గుడి నిర్మాణంలో ఎవరు అడ్డువచ్చినా ఆపేది లేదని స్పష్టం చేశారు.

## పరిశుభ్రతను పాటించిన హోటళ్లకు నజరానా



*ఇల్లెందుటౌన్, ప్రభాతవార్త:*

2022–23 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణంలో జీరో వేస్టేజ్, పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడని హోటళ్లను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా రూ.10వేల నజరానా ఇవ్వనున్నట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి, సీడీఎంఏ అధికారి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని హోటల్స్, పానీపూరి యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం హోటళ్లలో, పానీ పూరి విక్రయాల సమయంలో వినియోగించే ప్లాస్టిక్ వల్ల జీవన ప్రమాణాలు తగ్గిపోతాయని భావితరాలకు సైతం కాలుష్యంతో కూడిన వాతావరణాన్ని అందించినవాళ్లమవుతామని అన్నారు. వీటి వినియోగాన్ని పూర్తిగా నివారించినప్పుడే ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనగాస్తామన్నారు. పట్టణంలో ఎటువంటి కార్యాలు జరిగినా ప్రజలందరూ ప్లాస్టిక్‌ను దూరంగా పెట్టాలని తెలిపారు. వాటి స్థానంలో సీల్‌ప్లేట్లు, స్టీల్ గ్లాసులను మాత్రమే వినియోగించాలని సూచించారు. టీ స్టాల్‌లలో సైతం కేవలం స్టీల్, గాజు గ్లాసులలో మాత్రమే విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. వీటి వాడకం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఇప్పటికే ప్లాస్టిక్‌ను భారత ప్రభుత్వం నిషేధించిన విషయాన్ని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠిన చర్యలతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. మున్సిపల్ ఏఈ శంకర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, అతహర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్‌లో మైనారిటీ పాఠశాల విద్యార్థి ప్రతిభ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ పాల్వంచ మండలం కిన్నెరసానిలో గత మూడు రోజులుగా జరుగుతున్న విషయం విధితమే. ఆ పోటీలలో ఇల్లెందులోని మైనారిటీ గురుకులంలో చదివే పదో తరగతి విద్యార్థి ఎస్‌కె సల్మాన్ డిస్కస్ త్రోలో మూడో స్థానంలో నిలిచాడు. తమ పాఠశాల విద్యార్థి డిస్కస్‌త్రోలో విజయం సాధించడం పట్ల స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేష్, అకడమిక్ హెడ్ లతీఫ్, రీజినల్ కోఆర్డినేటర్ అరుణకుమారి, విజిలెన్స్ టీం సీతారాములు, జమీల్‌పాషా, ప్రిన్సిపాల్ కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు నజీంలు విద్యార్థిని అభినందించారు.




## సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షుడికి సన్మానం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా అధ్యక్షునిగా చాగర్ల లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఆయనను గురువారం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం, జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సీహెచ్ లక్ష్మయ్యలను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము హాజరై మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీని ఎత్తివేసి మార్కెట్ కమిటీ ద్వారానే జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం తక్షణం చెల్లించాలని, రానున్న రోజుల్లో దశల వారిగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చాగర్ల లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లా సెక్యూరిటీ గార్డ్స్ అందరినీ ఐక్యం చేసి ఒకే వేదికపై నడిపిస్తానని, రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్‌కె మున్సీర్‌ను కూడా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.వెంకటేశ్వర్లు, జెఎంఎస్ పి.నరసింహారావు, అటెండర్ ఎ.రమేష్‌బాబు, సీనియర్ సెక్యూరిటీ గార్డులు ఎస్‌కె మున్సీర్, కె.శ్రీనివాసరావు, ఎస్.మోహన్‌రావు, కె.లక్ష్మి, వై.మధు, సీహెచ్ విజయ, పి.హరికృష్ణ, డీఈవో రవి, ఎం.సదానందం, బి.చంద్రశేఖర్, ఎ.కార్తిక్, బి.రమేష్, జి.రంజిత్‌లు పాల్గొన్నారు.

## పోచమ్మగుడి పునర్నిర్మాణం జరగనివ్వం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగల పట్టణంలోని 2వ వార్డు పరిధిలోగల పోచమ్మ గుడి పునర్నిర్మాణాన్ని జరగకుండా అడ్డుకుంటామని గుడిని నిర్మించిన ఎలుక ఆదమ్మ వారసులు బొబ్బిలి లక్ష్మి ప్రసన్న, బొబ్బిలి శశికల, బొబ్బిలి అజయ్‌కుమార్ బొబ్బిలి విద్యాసాగర్ స్పష్టం చేశారు. గురువారం పోచమ్మగుడి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1950వ సంవత్సరంలో ఎలుక ఆదమ్మ ప్రభుత్వ స్థలంలో పోచమ్మగుడిని నిర్మించారని ఆదమ్మ అనంతరం వారసులుగా పూజలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఇటీవల వార్డు కౌన్సిలర్ పోచమ్మగుడి పునర్నిర్మాణం పేరుతో రాజకీయం చేస్తూ గుడి పునర్నిర్మాణం చేసి తనపేరు పెట్టుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. వార్డు కౌన్సిలర్ దౌర్జన్యంగా వ్యవహరిస్తూ గుడిపునర్నిర్మాణం పేరుతో ఇబ్బంకర వాతావరణాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. చెరువుకట్టవద్ద గల పోచమ్మగుడికి ఓసీ,బీసీలకు మాత్రమే అనుమతి ఉంటుందని దళితులకు అనుమతి ఉండదని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వారసులుగా తామే దాతల సహాయంతో గుడిని పునర్నిర్మిస్తామని గుడి పునర్నిర్మాణం పేరుతో కౌన్సిలర్ చేస్తున్న ప్రయత్నాలను తాము అడ్డుకుంటామని స్పష్టం చేశారు.



# ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు





*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :* స్థానిక మండల కేంద్రంలో జీడిగింజల గోడౌన్ సెంటర్లో వెలసియున్న సుబ్రహ్మణ్య ఆలయంలో గత వారం రోజులుగా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో యంయల్ఏ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువారం దమ్మపేట పోలీస్ యస్సై శ్రావణ్‌కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు దాదాపుగా 2500 మందిఅన్నప్రసాదాన్ని స్వీక రిం చారు. గత వారం రోజులుగా ప్రతి నిత్యం ప్రముఖ వేదపండితులు కౌతా సూర్యనారాయణ శాస్త్రి (సూరిబాబు ) పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి సమయంలో అయ్యప్ప స్వాములచే 18మెట్ల పడిపూజా వైభవంగా నిర్వహించారు. రాత్రి సమయంలో సుబ్రహ్మణ్య స్వామి వారి పల్లకి సేవను గ్రామంలో ఊరేగించారు. స్థానిక గ్రామ స్థుల సహకారంతో కమిటీ సభ్యులు ఈ వేడుకల ను నిర్వహించారు. కార్యక్రమంలో పవన్, సాయి, రుద్రం విష్ణు, పుల్లారావు, దారా శ్రీనివాసరావు, బోయిన రామకృష్ణ, మహదేవ చారి, తాళ్ళ వంశీకృష్ణ, శివకృష్ణ, సాయికృష్ణ, పోతిరాజు మహేష్, పసాద్, రంజిత్ స్వామి, గ్రామపెద్దలు జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయంప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, సుధాపల్లి నాగరాజు, మహిళలు తాళ్ళ రోహిణీ, రామలక్ష్మీ, హైమావతి, సీతామహాలక్ష్మీ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మసేవా సదనంలో హెల్త్ క్యాంప్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* అశ్వారావుపేటలోని అమ్మసేవా సదనం వృద్ధాశ్రమంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పట్టణానికి చెందిన జీవనశ్రీ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి హాజరయ్యారు. కాగా వైద్యులు వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి ఎస్ఐ చేతుల మీదుగా మందులు పంపిణీ చేపించారు. అదే విధంగా వారికి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవనశ్రీ వైద్యశాల సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకురాలు అనసూయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**సోషల్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో అన్నదానం, దుప్పట్లు పంపిణీ**

సోసల్ హెల్త్ కేర సొసైటీ ఆధ్వర్యంలో అమ్మసేవా సదనంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ హెల్త్ కేర్ సొసైటీ సభ్యులు కామేశ్వరావు, రావూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వీల్‌చైర్ వితరణ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(పిఎస్ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు రూ. 4వేల విలువ చేసే వీల్‌చైర్‌ను వితరణగా అందజేయడం జరిగింది. పిఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకుడు జక్కుల రాంబాబు గురువారం ఈ వీల్ చైర్‌ను ఎస్ఐలు రాజేష్ కుమార్, కిషోర్ రెడ్డిలకు అందజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో వికలాంగుల సౌకర్యార్థం ఒక వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని రాంబాబు తెలిపారు.



## నేడు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ పార్టీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు సిఫార్సు మేరకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవతో నియోజకవర్గంలోని పలు మండలాల్లోని లబ్దిదారులకు మంజూరి కాబడిన చెక్కులను నేడు పంపిణీ చేయనున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఉదయం 9గంటలకు అశ్వారావుపేటలోని 15 మంది లబ్దిదారులకు, అన్నపురెడ్డిపల్లిలో 1 చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు:ఎస్ఐ రాజేష్



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రాత్రి పట్టణంలో ఆయన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తులకు తాగి వాహనాలు నడిపితే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం వాహనాలు నడపడం వలనే జరుగుతున్నాయని తెలిపారు. కావున యువత జాగ్రత్తలు పాటించాలని, మీ తల్లిదండ్రులు కన్న కలలు వృదా చేయవద్దని వివరించారు. ఇదే క్రమంలో మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కావొద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ చలానాలు, వాహనం నడిపే టప్పుడు హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మేము చేసే వాహన తనిఖీలు కేవలం ప్రజల ప్రాణ రక్షణ కోసమేనని అన్నారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## మిల్లు యజమానులకు నోటీసులు జారీ

**కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రైస్ మిల్లుల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ గురువారం తెలిపారు. మిల్లుల పరిసర ప్రాంతాలలో గల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 21రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు.




## దమ్మపేటలో కృష్ణయ్య సంస్మరణ సభ



*దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన మలి దశ ఉద్యమంలో అశువులు బాసిన అమరజీవి కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ 13వ సంస్మరణ సభను ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మలి విడత తెలంగాణ పోరాట యోధుడిని స్మరించుకోవడం మన బాధ్యత అని గాజుబోయిన ఏసుబాబు తదితరులు పేర్కొన్నారు.

## ద్వారక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మెచ్చా



*దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం ఏలూరు జిల్లాలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల(చిన్న తిరుపతి) వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పలువురు ముఖ్య అనుచరులు, బంధువులతో కలిసి ఆలయానికి వెళ్ళిన మెచ్చా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. కాగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మెచ్చాకు ప్రత్యేక ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎయిడ్స్ నిర్మూలనపై ర్యాలీ




*దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం పురష్కరించుకొని దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో దమ్మపేట ప్రధాన సెంటర్‌లో ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పిస్తూ ఈ ప్రదర్శన జరిపారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. కావున వైద్య సలహాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మాధ/రి, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

# వైరా పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిజి నాగిరెడ్డి

**ఎస్సైప్రసాద్ పనితీరు భేష్: డిజి నాగిరెడ్డి**

*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*

వైరా పోలీస్‌స్టేషన్‌ను గురువారం నార్త్‌జోన్ అడిషనల్ డిజి నాగిరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డికి పోలీస్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ప్రతి రూమ్‌ను నాగిరెడ్డి సిపి విష్ణువారియర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసిన నాగిరెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ వైరా పోలీస్‌స్టేషన్‌లోని ఏర్పాట్లు , విధి నిర్వహణ చాలా బాగున్నాయని, ఈ సందర్భంగా ఎస్సై వీరప్రసాద్‌ను శభాష్ అంటూ అభినందించారు. ప్రతి పోలీస్ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని పటిష్టంగా అమలుపరచాలని ఆయన తెలిపారు. తొలుత పోలీస్‌స్టేషన్ ఆవరణలో నాగిరెడ్డి సిపి విష్ణువారియర్‌తో కలిసి మొక్కలు నాటారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ రేట్ తగ్గిపోయిందని, అదేవిధంగా ప్రమాదాలు జరిగిన వెంటనే సంఘటనా స్థలం వద్దకు పోలీస్ సిబ్బంది వెళ్లి మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. కక్ష్యదారులతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు, ఫ్రెండ్లీ పోలీస్ విధానం ఎంతో తృప్తినిచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్‌తో పాటు మధిర సిఐ మురళి, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ బాల్యానాయక్‌కు రివార్డు అందించిన ఎడిజి

*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*

వైరా పోలీస్‌స్టేషన్‌లో బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాల్యాను గురువారం నార్త్‌జోన్ అడిషనల్ డిజి నాగిరెడ్డి రివార్డు పత్రం అందించి అభినందించారు. ఖమ్మం జిల్లాలోనే బ్లూకోల్ట్ విధులు నిర్వహించడంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి కానిస్టేబుల్‌గా గుర్తించిన నాగిరెడ్డి బాల్యానాయక్‌కు ప్రశంసా పత్రం, రివార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం సిపి విష్ణువారియర్, వైరా ఏసిపి రెహమాన్, వైరా సిఐ సురేష్, మధిర సిఐ మురళితో పాటు పలువురు పోలీస్ సిబ్బంది బాల్యాను అభినందించారు.

## సింగరేణి తహశీల్దార్ బదిలీ

*కారేపల్లి, డిసెంబర్ 1,ప్రభాతవార్త*



సింగరేణి మండల తాహశీల్దార్ కోటా రవికుమార్ బదిలీపై కామేపలి ్ల మండలానికి వెళ్లారు. గురువారం దీనికి సంబందించి కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయా ్యయి. సింగరేణి తాహశీల్దార్‌గా నాయబ్ తాహశీల్దార్ కె. లక్ష్మీకి పూర్తిస్తాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సింగరేణి తాహశీల్దార్ కోటా రవికుమార్ 14 నెలల కాలం పనిచేసారు. కామేపల్లి మండల తాహశీల్దార్ జి. కృష్ణ ధరణి పోర్టల్ ద్వారా నిర్వహించే పనుల్లో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై సస్పెండ్‌కు గురికాగా కోటా రవికుమార్‌కు కామేపల్లి తాహశీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి ఛైర్మన్



*కారేపల్లి,ప్రభాతవార్త, డిసెంబర్ 1*

సింగరేణి మండలం సీతారాంపురంకు చెందిన గొర్రెల సొసైటీ అధ్యక్షులు పెరుగు మధు ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని గురువారం ఖమ్మం ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం పరామర్శించారు. మధు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరి ్పంచారు బాధిత కుటుంబానికి రూ. 8వేల నగదు ఆర్థిక సహాయంగా అందజేసారు. కుటుంబానికి అండగా ఉంటామని , పిల్లల చదువులకు తన వంతు సహకారం అందిస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్సూరు, మేకల నాగేశ్వరరావు, యాదవ సంఘ నాయకులు తెల్లబోయిన వెంకటరమణ, జడ మల్లేష్, కారేపల్లి సొసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## కట్టా జ్యోతికి జైపాల్ శుభాకాంక్షలు

*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*

ఐసిడిఎస్ గ్రేడ్2 సూపర్‌వైజర్‌గా ప్రమోషన్ సాధించిన కట్టా జ్యోతికి వైరా మున్సిపాల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఫనితి ఉష, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగి, కోఆప్షన్ సభ్యులు బీబాసాహెబ్, పట్టణ నాయకులు పనితి సైదులు పాల్గొన్నారు.

**సిసి రోడ్ల పనులు ప్రారంభం** మున్సిపాలిటీ పరిధిలోని 15, 19 వార్డుల్లో నిర్మిస్తున్న సిసి రోడ్ల శిలాఫలకాలను ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్‌తో అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.20కోట్లు తీసుకొచ్చి వైరా మున్సిపాలిటీలో 95% రోడ్లను సిసి రోడ్లుగా మలచడం జరిగిందన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*

ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీని విద్యాసంస్థల ఛైర్మన్ సంక్రాంతి సునీత ప్రారంభించారు. కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ దినాన్ని డిసెంబర్1న అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి యువతను చైతన్యపరుచుట ద్వారా ఎయిడ్స్ బారిన పడకుండా వారిని కాపాడుకోగలుగుతున్నాయని, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు మజీద్, వేణు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## కనకరత్నంను పరామర్శించిన మదన్‌లాల్

*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*

వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన అయినాల కనకరత్నం ఖమ్మంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాస్పిటల్‌కి వెళ్లి కనకరత్నంను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కనకరత్నం కుటుంబ సభ్యులను అధైర్యపడకండి, నేను అండగా ఉంటామని వారికి మదన్‌లాల్ ధైర్యం చెప్పారు.

## సేవే లయన్స్‌క్లబ్ ధ్యేయం

*వైరా,డిశెంబర్01,ప్రభాతవార్త:*




వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సాకేత్‌కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి అల్లుడు, కూతురు అయిన డాక్టర్ నీల సతీష్‌కుమార్, ఆశాజ్యోతిల పెళ్లిరోజు సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు ఉచితంగా 757 ర్యాంకుతో సాధించిన వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగెపు జ్యోత్స్నకు రూ.5వేలను అందించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా అదే ధ్యేయంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తుందని అన్నారు. ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత వైరా లయన్స్ క్లబ్‌కు దక్కిందన్నారు. కేక్ కట్ చేసి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, జోన్ ఛైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, మాదినేని సునీత, వై.బుచ్చిరామారావు, నూకల ప్రసాదరావు, గజ్జల కృష్ణమూర్తి, చక్రవర్తి, రామకృష్ణ, పెనుగొండ ఉపేందర్ రావు, మిట్టపల్లి సత్యంబాబు, కొణతాలపల్లి సుబ్బారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మచ్చారామారావు, చెరుకూరి శ్రీనివాసరావు, కృష్ణార్జున రావు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

**వైరా, డిశెంబర్01, ప్రభాతవార్త:** వైరా శ్రీకోదండ రామాలయంలో, శ్రీహరిహరసుత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతులు, లగడపాటి ప్రభాకర్, లక్ష్మీరాజ్యం దంపతులు, వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వనమా విశ్వేశ్వరరావు, నంబూరి మధు, చింతోజు నాగేశ్వరరావు, నూకల వాసు, ఎ ప్రసాదరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, రాయపూడి వెంకటేష్, రజిని, చెరుకూరి శ్రీనివాసరావు, యనమద్ది శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, సత్యంబాబు, చక్రవర్తి, రామకృష్ణ, తోటకూర శ్రీకాంత్, గురుస్వామి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌డే సందర్బంగా విద్యార్థుల ర్యాలీ



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 1*

కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్బంగా గురువారం బారీ ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నివారణకు సంబందించి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవగాహన కల్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జి ప్రిన్సిపాల జయప్రకాష్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, ప్రోగ్రాం అధికారి మోహన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి పలు సూచనలు తెలిపారు. ఎయిడ్స్‌కు మందులేదని నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పార్దసారధి, లక్ష్మీనారాయణ, యాకయ ్య, విజయేందర్, రాంబాబు, వనిత, కవిత, కృష్ణవేణి,రజని, పాషా, సుదీర్, బోధనేతర సిబ ్బంది పద్మావతి, నరసింహారావు, ప్రసాద్, కాశీంసాహెబ , వెంకటేశ్వర్లు, రాంబాబు, ఖాదర్ ఆలీ పాల్గొన్నారు.

## సబ్ సెంటర్‌ను పరిశీలించిన మండల వైద్యాధికారి

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 1*



మండల పరిదిలోని కొత్తకమలాపురంలో నిర్మా ణం పూర్తిచేసుకున ్న ప్రాథమిక ఉపకేంద్రం నూతన భవనాన్ని మండల వైద్యాదికారి యాసా హన్మంతరావు సందర్శించారు. సంబందిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి మౌలిక సదుపాయాలను పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులు లేకుండా చూడాలని నిర్మాణ పు పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తాతా వెంకటేశ్వర్లు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఎయిడ్స్ డే




*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 1*

ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కారేపల్లిలో గల మోడల్ స్కూల్‌లో ఎయిడ్స్ డే సందర్బంగా ర్యాలీ నిర్వహించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నినాదాలుచేసారు.వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ,పరిశుభ్రమైన సిరంజీలు వినియోగించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎం రాంప్రసాద్, పిఇటి మూసా పాల్గొన్నారు.

## ఘనంగా సాయిపల్లకి సేవ

*కారేపల్లి, డిసెంబర్ 1,ప్రభాతవార్త*

కారేపల్లి సాయిమందిరంలో గురువారాన్ని పురస్కరించుకుని సాయిబాబా వారికి అభిషేకాలు నిర్వహించారు. సాయి ఆలయం అయ్యప్ప, సాయి మాలదారులతో కిక్కిరిసి పోయింది. ఆలయ ధర్మకర్త యలమంచిలి సూర్యనారాయణ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మండల దీక్ష అయ్యప్ప మాలాదారులకు భిక్ష ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో యర్రా చక్రపాణి, డివై గిరి, యర్రా నరసింహారావు, ఎస్ వెంకటేశ్వర్లు బుచ్చి బాబు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలాదారులకు అన్నదానం



*సత్తుపల్లి ,డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

పట్టణంలోగల హరిహరాత్మజ అయ్యప్పస్వామి వారి ఆలయంలో అయ్యప్ప మాలాదారులకు సత్తుపల్లికి చెందిన ముస్లీం సోదరుడు ఎండి. షాకీర్ ఆయన కుమారులు కమల్ పాషా, రహమత్ పాషాలు గురువారం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మట్టా దయానంద్ మాట్లాడుతూ ఎండి. షాకీర్ మోటార్ సైకిల్ మెకానిక్ అని ఈయన మొదటి నుంచి సేవా భావం కలిగిన వ్యక్తి అని పిల్లలను సమాజ సేవ కలిగిన వ్యక్తులుగా తీర్చి దిద్దారని కొనియాడారు. షాకీర్ ఇద్దరు కమారులు కూడా ఓ పక్క వ్యాపారం చేసుకుంటూనే మరో పక్క సమాజ సేవలో పాల్గొని తమ వంతు బాధ్యతగా సమాజ సేవ చేస్తున్నారని అభినందించారు. ప్రతి ఏడాది రంజాన్‌మాసంలో హిందువులు ఉపవాసం చేసే ముస్లీం సోదరులకు ఇప్తార్ విందు ఇస్తున్న నేపథ్యంలో తాము కూడా అయ్యప్ప మాలాదారులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేసినట్లు షాకీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ద్రోణం రాజు మల్లిఖార్జున శర్మ, దురిశేటి శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్, అహ్మద్, వంగర రాకేష్, ఫణి, ఇల్లందు పట్టణానికి చెందిన రమేష్ గురుస్వామి బృంధం పాల్గొన్నారు. ఆలయ కమిటీ దయానంద్‌కు శాలువా కప్పి సన్మానించారు.

## ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ




*సత్తుపల్లి ,డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు చేతబూని పలు నినాదాలతో ప్రదర్శన చేస్తూ కళాశాల ప్రాంగణం నుంచి సత్తుపల్లి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సదర్భంగా కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రధానాచార్యులు పానెం రామచంద్రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్,ఎన్‌సీసీ, భాగ్య హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగం అధ్యాపకులు వీరన్న, సారంగపాణి, సరేన్, బంగారి, మధు, శ్రీధర్, రాంబాబు, శ్రీనివాస్, డా. మాధవి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుభాషిణి, చెన్నారావు, కృష్ణారావు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీలో అవగాహన సదస్సు



*సత్తుపల్లి,డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ నందు కొత్తగూడెం

ఏరియా జిఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు గురువారం ' సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ' అనే కార్యక్రమంపై ఓసీ ఉద్యోగులకు, అధికారులకు, సూపర్ వైజర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీజిఎం సేఫ్టీ కార్పొరేట్ గోపాల రాజు హాజరై ఓసీలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు మరియు అధికారులకు, సూపర్‌వైజర్లకు రోల్ ఆఫ్ ఇప్లిమెంటర్ అండ్ మానిటర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి కోటి రెడ్డి, కిష్టారం ఓసీ మేనేజర్ వెంకటేశ్వరరావు, పీఈ రమణరావు, కిష్టారం రక్షణ అధికారి గోపి కిషోర్, టీబీజీకెఎస్ (ఫిట్ సెక్రటరీ) గద్దె మురళీకృష్ణ, ఇతర అధికారులు మరియు సూపర్ వైజర్లు, సంక్షేమాధికారి విజయ్ సంధీప్ తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్‌లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



*పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త*

ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వియం. బంజర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గురువారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలి నిర్వహించారు. లంకాసాగర్ వైద్యురాలు డాక్టర్ శాంతారాణి మాట్లాడుతూ ప్రస్తుతం హెచ్ఐవి బారిన పడేవారి సంఖ్య చాలా తగ్గిందని, మరణాలు కూడా తగ్గాయన్నారు. హెచ్ఐవి పాజిటివ్ సోకిన వ్యక్తులు ఏఆర్‌టి మందులు తీసుకోవడం ద్వారా తమ జీవిత కాలాన్ని పూర్తిగా కొనసాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లంకాసాగర్ వైద్యురాలు డాక్టర్ శాంతారాణి, పీహెచ్ఎన్. ప్రమీల, హెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ఎస్. ప్రకాశరావు, పొట్టెమ్మ, నిర్మలకుమారి, ఎఎన్ఎం మంగతాయమ్మ, వర లక్ష్మి, శాంతమ్మ, ఇస్రాత్ బేగం, డిఎంవి. కుమారి, ఉదయకుమారి, కుమారి, నాగమణి, రాణి, కృష్ణకుమారి, హెల్త్ అసిస్టెంట్లు కరీముల్లా, రవికుమార్,నాగమణి, రాణి, లక్ష్మితిరుపతమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నేహ స్ఫూర్తి ట్రస్ట్ చేయూత



*పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త*

స్నేహ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న ఏడు హైస్కూళ్ళలోని 42 మంది విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సాహక బహుమతులను వారి వారి స్కూళ్ళకు వెళ్ళి గురువారం పంపిణీ చేశారు. సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ పరీక్షలో 8, 9, 10వ తరగతి నుంచి తెలుగు మీడియం చదువుతున్న విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా తరగతి నుంచి ఇద్దరిని ఎంపిక చేసి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంతో పాటు ట్రస్ట్ వ్యవస్థాపకులలో ఒకరైన పేరూరి అప్పారావు గత ఏడాది కరోనాతో మృతిచెందగా వారి కుమారులు పంపిపన వితరణతో 15 మంది అనాథ పిల్లలకు, పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు కొని బహుకరించారు. 2009లో ఏర్పడిన ట్రస్ట్ ద్వారా అప్పట నుంచి ఇప్పటివరకు గ్రామీణ విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహించడాన్ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు పొట్లపల్లి శ్రీనివాసరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, వేముల రవికుమార్, అత్తునూరి శాంతారెడ్డి, చిట్లూరి భాస్కరరావు, తాటిచర్ల శైలజ, షేక్ అబ్దుల్, జాన్‌బిలతో పాటు 15 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఈకెవైసి కేంద్రాలను సందర్శించిన సహాయ సంచాలకులు



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 1*

మండల పరిధిలోని తల్లాడ, పినపాక,అన్నారుగూడెం, బిల్లుపాడు, మల్లారం, నూతనకలు, మిట్టపల్లి, కుర్నవల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ద్వారా పిఎం కిసాన్ ఇ కెవైసి నమోదు కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఇ కెవైసి నమోదుకేంద్రాలను సత్తుపల్లి డివిజన్ సహాయ సంచాలకులు యు. నరసింహారావు, మండల వ్యవసాయాదికారి ఎండి తాజుద్దీన్, సందర్శించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం కోసం ఇ వెవైసి చేయించుకుని రైతు సోదరులంతా వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన ఈ కెవైసి నమోదు కేంద్రాలలో లేదా దగ్గరలోని మీ సేవ కేంద్రాలను,పోస్టాఫీస్‌లలో సంప్రదించి ఈ కెవైసి చేయించుకుని పిఎం కిసాన్ పథకం లబ్దిపొందాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*సత్తుపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో అయ్యగారిపేట, గౌరిగూడెం గ్రామాలలో గురువారం డీసీసీబీ డైరెక్టర్ సొసైటీ అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని కోరారు. ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ. 2060 చొప్పున, రెండవ రకం గ్రేడ్ -2 రకానికి రూ. 2040 చొప్పున నిర్ణయించిందన్నారు.




## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ



*కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది, ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నివారణ అందరి బాధ్యత, ఎయిడ్స్‌కు మందు లేదు, నివారణ ఒక్కటే మార్గం అంటూ ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీజన్య మాట్లాడుతూ మనల్ని మనం రక్షించుకోవడం, హెచ్ఐవి అంతం చేయడానికి సమానతని సాధించడం అని పేర్కొన్నారు. ఎయిడ్స్ పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్రమ లైంగిక సంబంధాల వలన కలిసిన రక్త మార్పిడి వలన ఎయిడ్స్ సంక్రమిస్తుందని పేర్కొన్నారు. చాప క్రింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం మనందరి లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రేవతి, హెచ్‌వి విజయశ్రీ, సూపర్‌వైజర్ రామారావు, పీహెచ్ఎన్. జయశ్రీ, ఎల్టి కంప్యూటర్ ఛార్లెస్, లింక్ వర్కర్ అనిల్‌కుమార్, ఎఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏపిడి



*కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్, డిఆర్‌డిఏ) ఆధ్వర్యంలో మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో మల్లికా గ్రామ సమాఖ్య నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిఆర్‌డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపిడి రావుల జయశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టాబ్ నమోదు, గన్ని బ్యాగ్స్, ట్రక్ షీట్ నమోదు తదితర వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం యం. వెంకట రామారావు, గ్రామ సమాఖ్య సభ్యులు పి. రామలక్ష్మి, రైతులు వాసిని నారాయణరావు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



*కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం పర్యటించారు. సండ్ర సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 30 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, పేదింటి ఆడబిడ్డల ప్రభుత్వ పెళ్ళి కానుక కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తన స్వంత ఖర్చులతో ఆడబిడ్డలకు పెళ్ళి కానుకగా చీరను బహుకరించారు.

# నేలకొండపల్లిలో ఎయిడ్స్ నివారణా ర్యాలీ

*నేలకొండపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు స్దానిక పిహెచ్సి, వసుందర ఒకేషనల్ నర్సింగ్ కాలేజీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రిబ్బన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో వాలంటీర్‌లు, విద్యార్ధులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్ధులు నినాధాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌కు మందు లేదు నివారణే మార్గం, ఎయిడ్స్ నివారణ అందరి భాధ్యత అంటూ వారు నినాధాలు చేసారు. అనంతరం నేలకొండపల్లిలోని



పిఎస్సార్ సెంటర్ నందు వారు మానవహారం ఏర్పాటు

చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, పిహెచ్ఎన్ చావా దుర్గ, హెచ్ఇవో వీరన్న, హెచ్‌వి తిరుపతమ్మ, శ్రీదేవి, హస్పిటల్ వైద్య సిబ్బంది, నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్, అధ్యాపకులు కే.గురవయ్య, భరత్, హెన, లక్ష్మణ్, భాస్కర్, తిలక్, కళ్యాణి, అరుణ, ప్రమోదు, శివ, బాలకృష్ణ, నాగశ్రీ, పాషా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు,

## కేజీబీవీలో రగ్గుల పంపిణీ



*తిరుమలాయపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

విద్యార్ధులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్దానాలను అధిరోహించాలని తానా ఎలక్టెడ్ చైర్మన్ నిరంజన్ సుంగవరపు అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 6వ తరగతి విద్యార్ధులకు తానా ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....భావి భారత పౌరులుగా భారతదేశ భవిష్యత్తు మార్చే శక్తి విద్యార్ధులు చేతిలో ఉందని తెలిపారు. విద్యార్ధులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్ధులకు ఉపయుక్తంగా తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ ట్రస్ట్ సామినేని రవి, విశ్వనాద్, జీసీడీవో ఉదయశ్రీ, బండి నాగేశ్వరరావు, తిగుళ్ళ శ్రీనివాస్, ప్రత్యేక అధికారి కె రమాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*




ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని వైద్యాధికారి రామారావు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, వైద్య విధాన పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఎయిడ్స్‌కు ఇప్పటికి సరైన మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. సురక్షితమైన లైంగిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ బారిని పడకుండా ఉంటామని తెలిపారు. అనుకోకుండా హెచ్ఐవి భారిన పడినవారు ఆదైర్యపడకుండా వైద్యులు సలహా మేరకు మందులు వాడుతూ జీవించవచ్చని సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్ధులతో మానవహారం నిర్వహించారు. ప్రధానాచార్యులు ఎస్ శ్రీనివాసరావు, అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో డీపీఎంవో ప్రభాకర్‌రావు, ఎన్ఎస్ఎస్ పీవో బి రామయ్య, చంద్రమౌళి, నారాయణరావు, నర్సింహారావు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల రికార్డుల తనిఖీ



*ముదిగొండ,డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాది హామీ పనులకు సంబంధించిన రికార్డుల ఆడిట్ గురువారం రోజున ఉపాధి హామీ పథకం డిప్యూటీ సీఈవో జి కాంతమ్మ, వెంకటష్ జాదవ్, ఎంపీడీవో మండలంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా మండలంలోని పమ్మి మల్లన్న పాలెం వనం వారికి కృష్ణాపురం, బాణాపురం, గోకినపల్లి గ్రామాలలోని ఉపాది హామీ పథకం రికార్డులను క్షేత్రస్దాయిలోని పనులను పరిశీలించారు. పరిశీలనలో 2017-18వ నుండి 2019-20సంవత్సరములలో ఎంపిక చేయబడిన పనులు ప్లానిటేషన్ విషంలో మల్లన్నపాలెం గ్రామం కిచెన్ షెడ్‌కు సంబంధించి వనం వారి కృష్ణాపురం గ్రామంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు బాణాపురం గ్రామంలో పశువుల నీటి తొట్టి నిర్మాణం గురించి పంపి గ్రామంలో పొలాల మధ్య అంతర్గత రహదారి ఏర్పాటులలో గోకినపల్లి గ్రామం పంచాయితీలలో ఉపాధి హామీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఏపీవోపి అజయ్‌కుమార్ ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శి ఉపాది హామీ పథకం సాంకేతిక సహాయదారులు, క్షేత్రసహాకులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 1*



స్దానిక శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గురువారం వివిద గ్రామాలలో కల్యాణలక్ష్మీ చెక్కులు, సిఎంఆర్‌ఎఫ్‌చెక్కులను పంపిణీ చేసారు. పినపాకలో ద్విచక్ర వాహనాలపై వెళ్లి కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కుతోపాటు చీరను బహుకరించారు. ముందుగా పినపాక, వెంకటాపురం, అంబేద్కర్ నగర్, రెడ్డిగూడెం, తల్లాడ, మల్లారంలలో చెక్కులను పంపిణీ చేసారు.

### నారాయణపురంలో ఘన స్వాగతం



తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించటం కోసం వచ్చిన ఎంఎల్ఏ సండ్రకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఈ సందర్బంగా కెసిఆర్ నూతన అసెంబ్లీకి నామకరణం చేసారని కేంద్రం కూడా నూతన లోక్ సభ కార్యాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేసారు.

### దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలి

దళిత జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపచేయాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) నాయకులు ఎంఎల్ఏకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కందాళని కలిసిన అఖిలపక్షం నాయకులు



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

పాలేరు నియోజకవర్గానికి మంజూరైన నర్సింగ్ కళాశాలను తిరుమలాయపాలెం మండలంలో ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని కూసుమంచి క్యాంప్ ఆఫీసులో కలిసి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం గురువారం అందించారు. ఈ సందర్బంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కళాశాల ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం తిరుమలాయపాలెం జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే కందాల కృషితో నియోజకవర్గానికి మంజూరైన కళాశాలను మండలంలో ఏర్పాటు చేస్తే కొంత అభివృద్ధి చెందుతుందని అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సాధన కమిటీ కన్వీనర్ కొమ్ము శ్రీను, గౌరవాధ్యక్షులు కొండబాల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, ఎంపీటసీ పాప, టీడీపీ మండల అధ్యక్షులు నామా ప్రసాద్, సీపీఎం పార్టీ మండల నాయకులు కొలిచలం స్వామి, తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నర్సయ్య, వైఎస్ఆర్, టీడీపీ మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ, వైఎస్ఆర్సీపి మండల నాయకులు అన్నభక్తుల కృష్ణ, సీపీఐ ఎంఎల్ నాయకులు గొర్రెపాటి రమేష్, షబ్బీర్, కొమ్ము వీరబాబు, ఎంపీపీ బోడా మంగీలాల్, భాషబోయిన వీరన్న, ఎన్ఎస్‌యుఐ నాయకులు మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసి రైతులు తప్పక చేయించుకోవాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*



పిఎం కిసాన్ లబ్ధి పొందుతున్న రైతులు అ ందరూ ఈకేవైసి తప్పక చేయించుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్‌వికే

నారాయణరావు వెల్లడించారు. గురువారం చెరువుమాధారం గ్రామంలో ఆయన ఈకేవైసి నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్బంగా ఏవో ఎస్‌వికే నారాయణరావు మాట్లాడుతూ ఈ పథకంలో లబ్ది పొందుతున్న రైతులు వారి యొక్క అకౌంట్‌కు ఈకేవైసి చేసుకోవాలని ఆయన చెప్పారు. తదుపరి విడత పిఎం కిసాన్ డబ్బులు పడాలంటే తప్పక ఈకేవైసి ఓటిపి ద్వారా, తమ సొంత ఫోన్ ద్వారా చేసుకోవచ్చునని ఆయన చెప్పారు. అలాగే, వేలిముద్రల ద్వారా సమీప సిఎస్‌సి లేదా మీసేవా సెంటర్‌లలో చేసుకోవచ్చునని ఆయన చెప్పారు. మిగతా వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను కానీ మీ సేవా సెంటర్‌ల నిర్వాహకులను కానీ సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇవో శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన జరగాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:* ఎయిడ్స్ రహిత సమ సమాజ స్థాపన జరగాలని, క్షణికావేశంలో పాడు వ్యాధికి గురై నిండు జీవితాలను నాశనం చేరసుకోవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు వివిధ పాఠశాలల విద్యార్థులు ఎయిడ్స్ రహిత సమాజం ఏర్పడాలని ప్లకార్డులు, స్లోగన్స్‌తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి వ్యాధి లక్షణాలు కానీ అనుమానం కానీ ఉన్నా తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఇది అంటుకునే వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని అన్నారు. వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లక్షణాలుంటే ఎలాంటి సందేహం లేకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, యుక్త వయస్సు వారు సైతం వ్యాధి పట్ల సరైనర అవగాహన లేక ఈ మహమ్మారి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, అదనపు వైద్యాధికారి శిరీష, డాక్టర్ సుకృత, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ రాకేష్, లయన్స్ క్లబ్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 17వ తేదీ నాటికి తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు పూర్తి చేయాలి



*కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:* సంకల్పంతో చేస్తే అసాధ్యం కానిదంటూ ఏమీ ఉండదని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పల్లె ప్రగతి కార్యక్రమాలపై పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 17వ తేదీ నాటికి తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావాలని చెప్పారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు ప్రక్రియ పర్యవేక్షణకు జెడ్పీ సీఈవోను ప్రత్యేక అధికారిగాను, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు ప్రక్రియకు డీఆర్‌డీవో ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 105 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 96 చోట్లు భూమి అప్పగించారని, వాటిలో 75 పూర్తి కాగా 12 పురోగతిలో ఉన్నాయని, ఇంకనూ 9 చోట్ల పనులు చేపట్టాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, ఉద్యాన అధికారి మరియన్న, ఐటీడీఏ ఉద్యాన అధికారి అశోక్, ఏపీడీ సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసమే టోర్నమెంట్‌లు

**- ముగిసిన ఆరవ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్‌లు**

**- పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య**



*పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:* గిరిజన విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును కోరి సిక్స్ ఇంటర్ సొసైటీ లీగల్ టోర్నమెంట్లు మన జిల్లా కిన్నెరసాని క్రీడా మైదానంలో జరగడం మన విద్యార్థుల భవిష్యత్తును బంగారుబాటలో పయనించడానికి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. గురువారం కిన్నెరసాని క్రీడా పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. వివిధ సొసైటీల నుంచి వచ్చిన క్రీడాకారులు వారికి సంబంధించిన సొసైటీ అధికారులు సిబ్బంది నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను ఆయన తిలకించిన తరువాత మాట్లాడారు. క్రీడలు మన శరీరానికి మానసిక ప్రశాంతతకు, ఉల్లాసానికి దోహదపడ తాయని అన్నారు. క్రీడలతో మేధాశక్తి పెరగడమే కాకుండా క్రీడల కోటాలో ఉద్యోగాలు కూడా పొందవచ్చని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ రమాదేవి, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్, రామలక్ష్మణ్, రవికుమార్, అరుణకుమారి, జ్యోతి పార్థసారథి, డిప్యూటీ సెక్రటరీ లతీఫ్, తిరుపతి, ప్రసాద్, వైఎస్‌డీ రాంలాల్, ఐటీడీఏ యూనిట్ అధికారులు, ఏటీడీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు కృష్ణయ్యకి ముదిరాజ్ మహాసభ ఘన నివాళి



*ఖమ్మం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :* మలిదశ తెలంగాణ అమరవీరుల ముదిరాజ్ పోలీసు కృష్ణయ్యకి తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా ఘన నివాళులర్పించారు. పోలీస్ కృష్ణయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ముదిరాజ్ సంఘం బలోపేతానికి ఎనలేని సేవలు చేశారని అటువంటి మహనీయులు మన మధ్య లేకపోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ శీలం పాపారావు ముదిరాజ్, రావుల హన్మంతరావు, కొప్పెర జానకిరామ్, వెంకటనర్సయ్య, బొమ్మకంటి సైదులు, పగడాల మల్లేష్, అనంతరాములు, అక్కి యశోద, కోటయ్య, ప్రతానపు రామనాథం, నర్ల శ్రీనివాస్, శేషయ్య, దంతాల నర్సింహారావు, వెంగంపల్లి సురేస్, పడిషబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555